నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 19-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:204 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

ప్రజలను పీడించి-తనదు
భజనలు చేయించినట్టి పాలక తతులన్
గజగజ లాడించి తుదకు
విజయము సాధించినాడు బెహలూల్ లోధీ !!
(19-4-1451 ఢిల్లీలో లోధీ
పాలన ప్రారంభం)

-రాధశ్రీ

చురక

అనుకూలం తీర్పులైతె
అద్భుతంగా ప్రశంసలు
ప్రతికూలం ఏదొచ్చిన
పట్టుపట్టి విమర్శలు
ప్రభుత్వం వక్ఫు బిల్లు
పాసుపైన కోర్టు బ్రేకు
అణుక్షిపణి అంటూ ఎలా
అమాత్యులు అంత షాకు

-వేల్పుల నారాయణ
9440433475

10 వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్..

-జపాన్ తో త్రైపాక్షిక ఒప్పందం

హైదరాబాద్, ఏప్రిల్ 18:డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల్లో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ఎన్‌టీటీ డేటా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం నంస్థ నెయిసా నెట్‌వర్క్స్ లు సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి.

ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ శరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుంది. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుంది. తెలంగాణను దేశంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది.

ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు.

లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. తెలంగాణలోని విద్యా సంస్థలతో భాగస్వామ్యంతో ఈ క్యాంపస్ ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది, రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదపడుతుంది.

భద్రతా దళాల ముందు లొంగిపోయిన 33 మంది నక్సల్స్

సుక్మాఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఛత్తీస్‌గఢ్‌లో 33 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం సుక్మా జిల్లాలో భద్రతా దళాల ముందు 33 మంది నక్సల్స్ లొంగిపోయారని పోలీసులు తెలిపారు. వారిలో తొమ్మిది మంది మహిళలు సహా 22 మంది మావోయిస్టులు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సెస్ (అఖీఖఈ) సీనియర్ అధికారుల ముందు లొంగిపోయారు. తరువాత ఇద్దరు మహిళలు సహా 11 మంది నక్సల్స్ పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్ కు రూ. 49 లక్షల బహుమతిని అధికారులు అందించారు. ఈ సందర్భంగా సుక్మా పోలీసు సూపరింటెండెంట్ (ఖ్ఖ) కిరణ్ చవాన్ మాట్లాడుతూ.. అమానవీయ మావోయిస్టు భావజాలం, స్థానిక గిరిజనులపై దౌర్జన్యాలతో నిరాశకు గురైన వీరంతా.. మావోయిస్టు క్యాడర్ ను బయటకు వచ్చారని సుక్మా తెలిపారు. మారుమూల గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నియాద్ నెల్లనార్' (మీ మంచి గ్రామం) పథకం, లొంగిపోయిన నక్సల్స్ కు పునరావాస విధానం వారిని ఆకట్టుకున్నాయని అధికారి తెలిపారు.

తెలంగాణ రైజింగ్‌లో పెట్టుబడి పెట్టండి

- జపాన్ పారిశ్రామికవేత్తలకు రేవంత్ ఆహ్వానం

టోక్యో, ఏప్రిల్ 18: తెలంగాణకు పెట్టుబడులతో రావాలని, చైనా ప్లస్ వన్ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ అధికారిక బృందం రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనేక అవకాశాలను సమగ్రంగా వివరించింది.

వివిధ రంగాలకు చెందిన 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ వ్యాపారవేత్తలను ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించారు.

"భారతదేశంలోనే అతిపిన్న రాష్ట్రమైన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతూ మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నది. జపాన్‌ను 'ఉదయించే సూర్యుడి దేశం' అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తున్నది," అని ఉద్ఘాటించారు.

"టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజల సౌమ్యత, మర్యాద, క్రమశిక్షణ నన్ను ఎంతగానో ఆకర్షించాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి మేము చాలా నేర్చుకున్నాము," అని పేర్కొన్నారు.

లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో నిధులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం గారు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, స్థిరమైన విధానాలను అందిస్తుందని వారికి భరోసా ఇచ్చారు.

"భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం," అని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జపాన్‌లోని భారత రాయబారి సిబి జార్జ్ గారు మాట్లాడుతూ, భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాలను వివరించారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ గారు మాట్లాడుతూ, తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నట్టు చెప్పారు.

ఇదే వేదికపై తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ 'ఫ్యూచర్ సిటీ' మరియు మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ప్రచార వీడియోలను ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో అనంతరం, తెలంగాణ ప్రతినిధి బృందం జపాన్‌లోని పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించింది, భవిష్యత్ సహకార అవకాశాలను చర్చించింది.

సరస్వతీ నదికి పుష్కరోత్సవం- ముస్తాబవుతున్న త్రివేణి సంగమం

-మే 15 నుంచి పుష్కర మహోత్సవం
-పుణ్య స్నానాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
-కాళేశ్వరంలో సరస్వతీ మాత ఏకశిలా విగ్రహం ఏర్పాటు
-రోజుకో మఠాధిపతి పుణ్య స్నానం చేసేలా ప్లాన్
-రోజుకు లక్ష మంది వస్తారని అంచనాలు
-2013 త్వరాత మళ్లీ ఇప్పుడు పుష్కరాలు

హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణంలో మే 15 నుంచి 26వ తేదీ వరకూ సరస్వతీ నది పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే పుష్కరాలకు సంబంధించిన పోస్టర్, వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను మంత్రులు మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. సరస్వతీ పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.

భక్తుల కోసం ఏర్పాట్లు

ఆలయాల దగ్గర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. మే 15 నుంచి 26 వరకు "12" రోజులు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతీ రోజు ఒక పీఠాధిపతి పుష్కర స్నానం చేయనున్నారు.

పుష్కర ప్రారంభం రోజు మే 15న శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారు.

మూడవ రోజు మే 17 న తుని తపోవనం పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి, మే18 పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి , మే 19 న నాసిక్ త్రయంబకేశ్వర్ శ్రీ శ్రీ శ్రీ మహామండలేశ్వర్ ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్, మే 23న హంపి విరుపాక్ష పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి పుష్కర స్నానం ఆచరిస్తారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు వచ్చి పుష్కర స్నానం చేసి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శనం చేసుకుంటారని ప్రభుత్వం అంచనా. ఇందుకు భక్తుల సౌకర్యార్థం సుమారు రూ. 35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు అధికారులు చేపట్టారు.

ఆవిష్కరించారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

కాళేశ్వరం వేదికగా..

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వేదికగా సరస్వతీ నది పుష్కరాలు మే నెల 15 నుంచి 26వ తేదీ వరకూ జరుగుతాయి.

దీనికి సంబంధించిన వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను, పోస్టర్‌ను నుంచి 26 వరకు సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నారు.

రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. కాళేశ్వరంలో 17 అడుగుల సరస్వతి ఏకశిలా విగ్రహం ఏర్పాటు చేస్తున్నా రు. 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చే పండితులతో ప్రత్యేక హోమాలు, హారతులు నిర్వహిస్తారు. కాళేశ్వరంలో గోదావరి, ప్రాణహితతో కలిసి సరస్వతి అంతర్వాహినిగా ప్రవహిస్తుంది. దీన్ని త్రివేణి సంగమంగా పిలుస్తారు. 2013లో సరస్వతీ పుష్కరాలు జరిగాయి. ఈ పుష్కరాలకు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉంది. భక్తుల కోసం వంద పడకల టెంట్ సిటీని ఏర్పాటు కూడా చేయనున్నారు.

రోజుకో పీఠాధిపతి పుణ్యస్నానాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహించనున్నందున కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో గతంలో తేది 2013 లో మే 30 నుంచి జూన్ 10వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు నిర్వహించారు. వచ్చే నెల 15 వ తేదీ నుంచి 26 వరకు "12" రోజులు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతీ రోజు ఒక పీఠాధిపతి పుష్కర స్నానం చేయనున్నారు.



చిరపుంజిలో కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డి..

కాంగ్రెస్ సీనియర్ నేత రఘువీరారెడ్డి చిరపుంజి (అస్సాం)లో పర్యటిస్తున్నారు. అక్కడ ప్రకృతిని ఆస్వాదిస్తున్న ఆయన ఓ వీడియో విడుదల చేశారు. 'కరువు ప్రాంతంలో పుట్టిన నాకు 365 రోజులూ వర్షాలు కురిసే చిరపుంజిని చూసినప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఇలాగే అన్ని కరవు ప్రాంతాలలో మంచి వర్షాలు పడాలని భగవంతుడి కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు. అక్కడి విశేషాలను వివరించారు.

హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో వర్షం

-ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన
-గాంధీ భవన్ ప్రాంతంలో నేలకూలిన భారీ చెట్టు
-వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన కరెంటు సరఫరా
-ట్రాఫిక్‌కు అంతరాయం.. ఉక్క పోతతో జనం

-హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. ఎన్ ఆర్ నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానపడుతున్నది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయిన పల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతు న్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురుస్తుంది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతున్నది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రాబోయే గంటలో హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ..

-రూ. 562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

హైదరాబాద్, ఏప్రిల్ 18:తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది.

ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది.

ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.

రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని అన్నారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని అన్నారు.

టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్థానంగా మార్చుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నట్లు చెప్పారు.

మైసమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, ఏప్రిల్ 18: మైసమ్మతల్లి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో జ్యువెల్లరీ వ్యాపారి మహేందర్ నికుంజ్ సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ కమిటీ సభ్యులు నగ్మా మాలకమ్మ, పప్పి మలకమ్మ, ఆర్తి మాలకమ్మ, గౌరి నాయక్, శృతి నాయక్, మోండా మార్కెట్, బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, ఆలయ నిర్మాణ దాత మహేందర్ నికుంజ్, నాయకులు నాగులు, జయరాజ్, మహేష్ యాదవ్, శ్రీనాథ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహారమే కాలేయ ఔషధం

(19 ఏప్రిల్ "ప్రపంచ కాలేయ దినం" సందర్భంగా)

కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీకరించింది.

సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారుచేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయుట లాంటి 500లకు పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస జ్ఞానాన్ని మనం కలిగి ఉంటూ, లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలిచి జీవనశైలినా మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయస్సుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరమని గమనించాలి.

ఆహారమే ఔషధం - కాలేయ ఆరోగ్యమే మహాభాగ్యం :

శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" లేదా "వరల్డ్ లివర్ డే" పాటించడం జరుగుతున్నది. 2025 ప్రపంచ కాలేయ దినం ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" లేదా "ఫుడ్ ఈజ్ మెడిసిన్" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి.

కాలేయ అనారోగ్యానికి కారణాలు, లివర్ వ్యాధి లక్షణాలు:

ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారణ జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు అవుతాయని గమనించాలి.

దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాల్లో కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరితే కాలేయం దీర్ఘకాలిక అలసట అనుభవంలోకి రావడం, చర్మం/కండ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి.

కాలేయ ఆరోగ్య పరిరక్షణకు చిట్కాలు:

మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితం కావడం, ఆరోగ్యం సమకూరడం కలుగుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి. కాలేయ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలు, కాలేయ రుగ్మతలకు సంబంధించిన రోగ లక్షణాలు, ఆరోగ్యవంతమైన లివర్‌కు తీసుకోవలసిన జాగ్రత్తలు లాంటి విషయాల్లో కనీస అవగాహన కలిగి మన కాలేయాన్ని, మన ఆరోగ్యాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుందాం, కాలేయ చురుకుదనానికి సదలవాట్ల దివ్య జీవనశైలి ఔషధాలను అందిద్దాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

రాష్ట్రీయ కర్మయోగి జన్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:'రాష్ట్రీయ కర్మయోగి జన్ సేవ కార్యక్రమం'లో భాగంగా ఒక సమావేశాన్ని ఆయుష్ శాఖ బుధవారం నిర్వహించింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఉద్యోగుల్లో సేవాప్రధాన ధోరణిని, వృత్తినైపుణ్యాలను పెంచడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ సమావేశాన్ని 'మిషన్ కర్మయోగి'లో భాగంగా కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సహకారంతో నిర్వహించారు.

ఇదివరకు మార్చి నెల 18న ఏర్పాటు చేసిన ఇదే తరహా సమావేశం ఒకటో దశను ఆయుష్ శాఖ కార్యదర్శి శ్రీ వైద్య రాజేశ్ కోటేచా ప్రారంభించారు. సిబ్బందిని మరింత సమర్థులుగాను, బాధ్యతాయుతంగాను తీర్చిదిద్దడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని శ్రీ వైద్య రాజేశ్ కోటేచా స్పష్టం చేశారు. సేవలను మెరుగుపరచాలన్న ధ్యేయంతో అందిస్తున్న శిక్షణను దీనిలో పాల్గొన్న వారు తమ రోజువారీ విధుల నిర్వహణలో అమలు చేయండంటూ వారిని ఆయన ప్రోత్సహించారు.

సమావేశం రెండో దశకు ప్రోగ్రాం డైరెక్టరు డాక్టర్ సుబోధ్ కుమార్ నాయకత్వం వహించగా శిప్రా సింగ్ ఈ సమావేశాన్ని సమన్వయపరిచారు. దీనిలో మాటామంతీ సమూనాను అనుసరించారు. సాంప్రదాయక ఉపన్యాసాలకు బదులు ఆచరణాత్మక శిక్షణకు ప్రాధాన్యాన్నిచ్చారు. ఉద్యోగులు వారు పోషించాల్సిన భూమికలను, అందించాల్సిన తోడ్పాటులను అర్థం చేసుకొనేటట్లు వారితో చర్చించడం, వారిని జట్లు జట్లుగా పనిచేయాలని సూచించడం, వారికి కొన్ని సమస్యలను ఇచ్చి వాటిని పరిష్కరించాలని చెప్పడం వంటి పద్ధతులను శిక్షణలో భాగంగా పొందుపరిచారు.

స్వీయ అవగాహన, ప్రేరణ, నాయకత్వం వహించడం వంటి విషయాలపై దృష్టిని సారిస్తూ నాలుగు సమావేశాల్ని ఏర్పాటు చేశారు. ఆయుర్వేద, యోగా, ఇతర సాంప్రదాయిక వైద్య వ్యవస్థలలో ప్రస్తుతం సాగుతున్న కార్యక్రమాలకు సంబంధించిన కేస్ స్టడీస్‌ను కూడా ఈ ఆచరణాత్మక శిక్షణ కోసం అందజేశారు.

మంత్రిత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వ్యక్తిగతంగా స్వీకరించాల్సిన బాధ్యతలు, ప్రజాసేవకు ఉన్న విస్తృత ప్రభావం..వీటి విషయంలో అవగాహనను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఆయుష్ శాఖ తన సిబ్బందిలో సామర్థ్యాలను, దక్షతను బలోపేతం చేయడానికి తన ప్రయత్నాలను ఇకముందు కూడా కొనసాగిస్తూ ఉంటుంది.

గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలి -ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 18: గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దుచేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. . ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టి వేయబడ్డాయని చెప్పారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించిందని విమర్శించారు. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయమన్నారు. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలున్నాయని చెప్పారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందన్నారు.

జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని వెల్లడించారు. అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారు

పిన్నాపురం ప్రాజెక్టు సైట్ ను పరిశీలించిన కేంద్రమంత్రి

కర్నూలు, ఏప్రిల్ 18: కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలంలోని గని సోలార్ పార్క్ ను కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ ,పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషి సందర్శించారు. అనంతరం పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన కేంద్ర మంత్రి. అంతకుముందు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కార్యాలయానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రిని సత్కరించారు.. వెంకటేశ్వర స్వామి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లాలోని పలు సమస్యలపై కేంద్ర మంత్రికి నాగరాజు వినతిపత్రం సమర్పించారు. కూటమి నేతల ఐక్యంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి ఎంపికి సూచించారు.

అత్యాచారయత్నం కాదంటే కాదు..

హైదరాబాద్, ఏప్రిల్ 18: హైదరాబాద్ లోని ఎంఎంటిఎస్ ట్రైన్‌లో అత్యాచారయత్నం వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అయితే.. ఈ కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. ట్రైన్ లో యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు.

కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటువంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటువంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.

క్షేత్రస్థాయిలో రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని పెంచేందుకు తొలిసారిగా బూత్ స్థాయి కార్యకర్తల(బీఎల్ఏ)కు కేంద్ర ఎన్నికల కమిషన్ శిక్షణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:రానున్న రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బీహార్ కు చెందిన బూత్ స్థాయి కార్యకర్తల (బీఎల్ఏ)కు కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీఐ) శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. తదనుగుణంగా న్యూఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలెక్షన్ మేనేజ్మెంట్-ఐఐఐడీఈఎం లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. గుర్తింపు పొందిన 10 బీహార్ రాజకీయ పార్టీల బీఎల్ఏలు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

తొలిసారిగా ఏర్పాటైన ఇటువంటి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్, ఇతర ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ప్రతినిధులనుద్దేశించి ప్రసంగించారు. మార్చి 4న జరిగిన ముఖ్య ఎన్నికల అధికారుల (సీఈఓ)ల సమావేశంలో శిక్షణా కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఏ పాత్ర ప్రాముఖ్యాన్ని గుర్తించిన కమిషన్, వారికి తగిన శిక్షణనందించడం వల్ల వారి బాధ్యతల నిర్వహణ మరింత మెరుగవగలదని భావించింది. 1950, '51 ప్రజా ప్రాతినిధ్య (ఆర్పీ) చట్టాలు,1960 ఓటర్ల నమోదు నిబంధనల చట్టం, 1961 ఎన్నికల నిర్వహణ నిబంధనల చట్టం, ఎప్పటికప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసే మార్గదర్శక సూత్రాలు బీఎల్ఏల విధుల గురించి పేర్కొంటున్నాయి.

చట్టప్రకారం బీఎల్ఏల నియామకం, పాత్ర, బాధ్యతల పట్ల ప్రతినిధులకు అవగాహన కలిగించారు. ఎన్నికల కోసం సన్నద్ధమవడం, తాజా పద్ధతుల పట్ల అవగాహన, ఎన్నికల జాబితాలు, పత్రాలు, పద్ధతుల్లో జరిగే మార్పులు, చేర్పులు సహా ఎన్నికల ప్రక్రియలోని అన్ని అంశాల పట్ల వారికి అవగాహనను కల్పించారు. 1950 ఆర్పీ చట్టం సూత్రాల ప్రకారం ఎటువంటి లోపాలకు తావులేని ఎన్నికల నిర్వహణలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషిస్తారు, దాంతో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు వీరిని నియమిస్తాయి. ప్రకటించిన తుది ఎన్నికల ఫలితాల పట్ల అసంతృప్తి చెందిన పక్షంలో 1950 ఆర్పీ చట్టంలోని 24ఏ, 24బీ సెక్షన్ల ప్రకారం మొదటి, రెండో అప్పీళ్ళ ద్వారా తమ ఫిర్యాదుని నమోదు చేయడం గురించి కూడా బీఎల్ఏలకు శిక్షణనిస్తున్నారు.

ఇతర దిగుమతి వ్యవస్థలకు అనుగుణంగా కొత్త ఫ్లాట్ ఫీజు నమూనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:బొగ్గు దిగుమతుల పర్యవేక్షణలో మరింత పారదర్శకత, సామర్థ్యాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ బొగ్గు దిగుమతి పర్యవేక్షణ పోర్టల్ (సీఐఎంఎస్) ను ప్రారంభించింది. బొగ్గు దిగుమతుల ప్రత్యామ్నాయాలకు సంబంధించిన నిర్ణయాలను ఆచితూచి తీసుకోవడంలో.. వాస్తవాధారిత పర్యవేక్షణల ద్వారా.. ప్రభుత్వ ఆత్మనిర్భర్ ఆశయ సాకార లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పథకం కీలకం కాగలదు.

బొగ్గు దిగుమతి నివేదికల క్రమబద్ధీకరణ కోసం అభివృద్ధిపరచిన డిజిటల్ వేదిక సీఐఎంఎస్, విధాన రూపకల్పన, వివిధ రంగాల విశ్లేషణల కోసం అవసరమైన సమాచారాన్ని సకాలంలో, కచ్చితత్వంతో అందిస్తుంది. ఇకపై దేశ తీరాన్ని చేరే సరుకుల సమాచారాన్ని బొగ్గు దిగుమతిదార్లు సరుకు చేరిన వెంటనే, లేదా ముందస్తుగానే సీఐఎంఎస్ పోర్టల్ పై నమోదు చేయవలసి ఉంటుంది.

వ్యాపార సౌలభ్యాన్ని మరింత ప్రోత్సహించేందుకు, దిగుమతి పర్యవేక్షణ ప్లాట్‌ఫాంలలో ఏకరూపత కోసం బొగ్గు మంత్రిత్వశాఖ సీఐఎంఎస్ పోర్టల్ రిజిస్ట్రేషన్ రుసుమును హేతుబద్ధీకరించింది.

15 ఏప్రిల్ నుండి అమలయ్యే నూతన రుసుము వ్యవస్థలో భాగంగా సరుకు పరిమాణంతో సంబంధం లేకుండా, ప్రతి లావాదేవీకి రిజిస్ట్రేషన్ చార్జీల కింద రూ. 500 రూపాయలు మాత్రమే వసూలు చేస్తారు. గతంలో సరుకు పరిమాణాన్ని బట్టి రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ. 500 నుంచి రూ. 1,00,000 వరకూ వసూలు చేసేవారు. రిజిస్ట్రేషన్ ఫీజులో చేపట్టిన ఈ హేతుబద్ధీకరణ, స్టీల్ దిగుమతి పర్యవేక్షణ వ్యవస్థ (ఎస్ఐఎంఎస్), నాన్-ఫెర్రస్ దిగుమతి పర్యవేక్షణ వ్యవస్థ (ఎన్ఎఫ్ఐఎంఎస్), కాగితం దిగుమతి పర్యవేక్షణ వ్యవస్థ (పీఐఎంఎస్) వంటి ఇతర పర్యవేక్షణ వ్యవస్థలు అనుసరిస్తున్న ఫ్లాట్ ఫీజు నమూనాలకు అనుగుణంగా ఉంది.

కొత్త పద్ధతిలో దిగుమతిదారులు సీఐఎంఎస్ పోర్టల్ నుంచి ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ నెంబరును పొందవలసి ఉంటుంది. కస్టమ్స్ క్లియరెన్స్ సమయంలో ఆ నెంబరును బిల్ ఆఫ్ ఎంట్రీగా చూపవలసి ఉంటుంది. పెరుగుతున్న దేశ పారిశ్రామిక, ఇంధన అవసరాలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సులభతరం చేసేందుకు, పారదర్శకతను పెంపొందించేందుకు, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది.

టీటీడీ ఈవో బంగ్లాలో మాజీ ఉద్యోగిని కాటేసిన నాగుపాము

తిరుపతి, ఏప్రిల్ 18:తిరుపతిలో టీటీడీ ఈవో జే శ్యామలరావు బంగ్లాలో నాగుపాము కలకలం రేపింది. గురువారం రాత్రి ఓ భారీ నాగుపాము లోపలికి దూరింది.. వెంటనే అప్రమత్తమైన బంగ్లా సిబ్బంది వెంటనే పామును పట్టేందుకు టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి రవీందర్ నాయుడుకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే టీటీడీ ఈవో బంగ్లాకు వచ్చారు.. చాకచక్యంగా పామును పట్టుకుని గోనె సంచెలో వేస్తుండగా.. ఆ పాము రవీందర్ నాయుడు చేతిపై కాటు వేసింది. వెంటనే అక్కడే ఉన్న సిబ్బంది ఆయన్ను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. ప్రస్తుతం రవీందర్ నాయుడు ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు చెబుతున్నారు. గతంలో కూడా టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి భాస్కర్ నాయుడు పామును పట్టుకునే ప్రయత్నం చేయగా కాటు వేసింది. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారగా.. ప్రభుత్వం, టీటీడీ సూచనతో మెరుగైన వైద్యం అందించడంతో కోలుకున్నారు.

అయితే ఈ ఘటన తర్వాత భాస్కర్ నాయుడు మళ్లీ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. ఇప్పుడు మరో రిటైర్డ్ ఉద్యోగి రవీంద్ర నాయుడిని నాగుపాము కాటు వేసింది.

కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు - బీజేపీ శ్రేణుల ఆగ్రహం

-బహిరంగ క్షమాపణ చెప్పాలి
-అంబర్‌పేట తిలక్‌నగర్ చౌరస్తాలో ఆందోళన
-అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్, ఏప్రిల్ 18: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపైబీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం అంబర్‌పేట తిలక్ నగర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు.

ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓ నిరసన కార్యక్రమంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారని సంగతి విదితమే. దీనికి నిరసనగా బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గం నాయకుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు.ఆ మాటలను ఉపసంహరించుకోవాలి

ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అంజన్ కుమార్ యాదవ్ వెంటనే తాను మాట్లాడిన అసభ్య పదజాలలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ మాటలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ వై. అమృత, నందకిషోర్ యాదవ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజు, మధు యాదవ్, యశ్వంత్, ఎంబీ కిషోర్, ప్రశాంత్ జోషి, పనం రమేష్, బల్వీర్, మైలారం రాజు, నాగభూషణ చారి, జ్యోతి, లక్ష్మణ్, సురేష్ యాదవ్, ప్రవీణ్, భాస్కర్ యాదవ్, క్షీర్ సాగర్, అరవింద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

100 కేసులు పెట్టినా భయపడను- భూమన కరుణాకర్ రెడ్డి

-టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేశారంటూ భూమనపై కేసు
-విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానన్న భూమన
-ఏ తప్పు జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటానని వ్యాఖ్య

తిరుపతి, ఏప్రిల్ 18:టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ? ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని? ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడకపోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని? ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు.

తప్పుదోవ పట్టించే క్లెయిములు, అనుచిత వ్యాపార పద్ధతులపై 'ఐఐటీ-జేఈఈ', 'నీట్' కోచింగ్ కేంద్రాలు కొన్నిటికి సీసీపీఏ నోటీసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:వినియోగదారు పరిరక్షణ చట్టం-2019 తోపాటు 'కోచింగ్ రంగంలో తప్పుదోవ పట్టించే ప్రకటనలను అడ్డుకోవడానికి ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు-2024'కు కోచింగ్ కేంద్రాలు కచ్చితంగా కట్టుబడి ఉండాలంటూ కేంద్ర వినియోగదారు పరిరక్షణ ప్రాధికరణ (సీసీపీఏ) సలహా ఇచ్చింది.

ఆయా కోచింగ్ కేంద్రాలు తెలియజేసే సమాచారం యథార్థంగా, స్పష్టంగా, తప్పుదోవపట్టించే వాదాలకు చోటివ్వనిదిగా ఉండాలని, ముఖ్య అంశాలను వినియో గదారులకు తెలియజేయకుండా దాచిపెట్టేదిగా ఉండరాదని సీసీపీఏ తెలిపింది. దీనికి తోడు, కోచింగ్ కేంద్రాలు విజయానికి మాదీ హామీ అని పేర్కొనడం మానుకోవాలంది.

విద్యార్థుల పేర్లు, ర్యాంకులు, ఏ కోర్సు, కోర్సుకు చెల్లింపు చేసిందీ లేనిదీ వంటి ముఖ్య వివరాలను ప్రకటనల్లో నూటిగా తెలియజేయాలంది.

వినియోగదారులను తప్పుదోవ పట్టకుండా చూడడానికిగాను ఇతర ప్రధాన విషయాలను కూడా గమనిక పేరిట సమాన ఆకారంలో, అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని పేర్కొంది.

ఐఐటీ-జేఈఈ, 'నీట్' (ఎన్ఈఈటీ) వంటి పరీక్షల ఫలితాలు ఇటీవల వెలువడిన తరువాత, 'కోచింగ్ రంగంలో తప్పుదోవ పట్టించే ప్రకటనలను అడ్డుకోవడానికి ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు-2024'ను కోచింగ్ కేంద్రాలు పాటించడం లేదన్న విషయాన్ని సీసీపీఏ గమనించింది.

పైన ప్రస్తావించిన క్లెయిములు, వ్యవహారాలు వినియోగదారు పరిరక్షణ చట్టం-2019లో సెక్షన్ - 2(28) తోపాటు 2 (47) సహా వివిధ నిబంధనలనే కాకుండా, కోచింగ్ రంగంలో తప్పుదోవ పట్టించే ప్రకటన నిరోధానికి ఉద్దేశించిన మార్గదర్శకాలు-2024ను కూడా ఉల్లంఘించినట్లుగా కనబడుతోంది.

కోచింగ్ రంగంలో తప్పుదోవ పట్టించే ప్రకటన నిరోధానికి ఉద్దేశించిన మార్గదర్శకాలు-2024ను కిందటి ఏడాది నవంబరు 13న జారీ చేశారు.

ఈ మార్గదర్శకాలు కోచింగ్ కేంద్రాలు వాటి సేవలను పెంచుకోవడానికి తప్పుడు క్లెయిములను, తప్పుడు ప్రకటనలను, తప్పుదోవ పట్టించే ప్రకటనలను ఇవ్వకుండా అడ్డుకొంటాయి. అంతేకాక దగాకోరు విధానాలకు పాల్పడకుండా నిరోధిస్తాయి. విద్యార్థులను దోచుకోవడాన్ని నివారించే, వారు తప్పుడు వాగ్దానాల వలలో పడకుండా చూసే, లేదా అనుచిత ఒప్పందాలకు బద్ధులు కాకుండా చూసే క్రమంలో ఈ మార్గదర్శక సూత్రాల రూపకల్పన ఒక కీలక నిర్ణయం. అంతేకాదు,

కోచింగ్ రంగంలో పారదర్శకత్వాన్ని పెంచడానికి, విద్యార్థులతోపాటు వారి కుటుంబాలు సరైన, వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని తదనుగు ణంగా నిర్ణయాలు తీసుకోవడంలో వారికి సాయపడడానికి ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయి. ఈ మార్గదర్శకాలు ప్రస్తుతం అమలవుతున్న నియమాలకు అనుబంధంగా ఉంటూనే, కోచింగ్ రంగంలో ప్రకటనలను క్రమబద్ధీకరించే నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తాయి.

వినియోగదారు హక్కులను పరిరక్షించడంతోపాటు కోచింగ్ రంగంలో పారదర్శకత్వానికి పట్టం కట్టడానికి చేపట్టిన ఒక ముఖ్య నిర్ణయంలో భాగంగా, సీసీపీఏ గత మూడు సంవత్సరాల్లో కోచింగ్ కేంద్రాలు తప్పుదోవ పట్టించే ప్రకటనలకు, న్యాయవిరుద్ధ వ్యాపార పద్ధతులకు, ఉల్లంఘనలకు పాల్పడిన సందర్భాల్లో ఆ కేంద్రాలపై తగిన చర్యలు తీసుకుంది.

ఈ విషయంలో, సీసీపీఏ 49 నోటీసులను జారీ చేసింది. 24 కోచింగ్ కేంద్రాలకు మొత్తం రూ.77.60 లక్షల జరిమానాను విధించింది.

తప్పుదోవ పట్టించే ప్రకటనలకు, అనుచిత వ్యాపార ధోరణులకు ఒడిగట్టడాన్ని మానుకో వాలని ఆ కేంద్రాలకు ఆదేశాలు కూడా ఇచ్చింది.

సీసీపీఏ ఇంతకు ముందు యూపీఎస్సీ సీఎస్ఈ, ఐఐటీ-జేఈఈ, నీట్, ఆర్బీఐ, నాబార్డ్ సహా ఇతర పోటీ పరీక్షలకు సేవలను అందిస్తున్న కోచింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకుంది. దీంతో, వినియోగదారు పరిరక్షణ చట్టం-2019ని అతిక్రమిస్తూ ఎలాంటి తప్పుడు ప్రకటనలు గాని, లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనలు గాని వెలువడకుండా చూడడానికి కట్టుబడి ఉంటానని సీసీపీఏ తాను వ్యక్తం చేసిన నిబద్ధతను పునరుద్ఘాటించినట్లు అవుతోంది.

అభివృద్ధి చెందిన దేశంగా, అగ్ర సైనిక శక్తిగా భారత్ ఆవిర్భావం తథ్యం: రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:న్యూఢిల్లీలో ఈరోజు (ఏప్రిల్ 17 న) జరిగిన డిఫెన్స్ కాంక్లేవ్ కార్యమంలో పాల్గొన్న రక్షణమంత్రి శ్రీ రాజనాథ్ సింగ్, స్వయం సమృద్ధ, భవిష్యత్-సంసిద్ధ భారత్ గురించి ఆసక్తికర వివరణను సభ ముందుంచారు. స్వదేశీకరణ, సృజనాత్మకత, ప్రపంచ నాయకత్వ లక్ష్యాల వైపు స్పష్టమైన అడుగులు వేస్తున్న భారత్, తన సరిహద్దులను కాపాడుకుంటూ అంతర్జాతీయ రక్షణ వ్యవస్థలో తన పాత్ర కీలకమైందన్న సంకేతాలను చేరవేస్తోందన్నారు. "సంపూర్ణమైన అభివృద్ధి సాధించిన దేశంగా, ప్రపంచ అగ్ర సైనిక శక్తిగా భారత్ ఆవిర్భావం మరెంతో దూరం లేదు'' అని రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం, రక్షణ రంగ పునరుద్ధరణ, బలోపేతాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, రక్షణ అవసరాలను తీర్చుకునేందుకు భారత్ దిగుమతులపైనే ఆధారపడుతుందన్న అపోహను తొలగించడం తమ ముందున్న అతిపెద్ద సవాలని రక్షణ మంత్రి పేర్కొన్నారు. "దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, తన అవసరాలను తీర్చుకోవడం సహా ఎగుమతి అవకాశాలను సాధ్యం చేయగల రక్షణ పారిశ్రామిక వ్యవస్థను దేశం ఏర్పాటు చేసుకుంటుంది" అని శ్రీ రాజనాథ్ సింగ్ అన్నారు.

''స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్న దేశ రక్షణ రంగం, ప్రపంచ పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించగలదు" అని శ్రీ రాజనాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. మేకిన్ ఇండియా కార్యక్రమం కేవలం దేశ రక్షణ ఉత్పాదక వ్యవస్థల బలోపేతానికే పరిమితమవక, ప్రపంచ రక్షణ పంపిణీ వ్యవస్థలను పరిపుష్టం చేయగల సత్తా కలదని చెప్పారు. దేశ భద్రత, వ్యూహాత్మక స్వాతంత్ర్యాలు లక్ష్యంగా గల రక్షణ ఉత్పత్తి సామాన్యాలు, ప్రపంచ పంపిణీ వ్యవస్థల్లో తలెత్తే ఆటుపోట్లను తట్టుకునే సత్తాను అందిస్తున్నాయన్నారు.

పెరుగుతున్న భారత్ రక్షణ సామర్థ్యం సంఘర్షణలకు ప్రేరేపించే ఉద్దేశంతో చేపట్టింది కాదని మంత్రి స్పష్టం చేశారు. "శాంతి పరిరక్షణ సాధనలో మా రక్షణ సామర్థ్యం విశ్వసనీయ నిరోధక శక్తిగా పనిచేస్తుంది. శక్తిమంతంగా ఉన్నప్పుడే శాంతి స్థాపన సాధ్యపడుతుంది" అని రక్షణ మంత్రి చెప్పారు.

రానున్న రోజుల్లో యుద్ధరంగంలో చోటుచేసుకోనున్న మార్పులను ప్రస్తావిస్తూ, ముందు ముందు యుద్ధాలు మరింత హింసాత్మకంగా, అనూహ్యంగా మారతాయని అభిప్రాయపడ్డారు. సైబర్, అంతరిక్ష రంగాలు రణ క్షేత్రాలుగా మారుతున్నాయని, అభిప్రాయాలు, దృక్కోణాలను ప్రభావితం చేసే యుద్ధాలు కూడా నేడు పరిపాటయ్యాయని మంత్రి విశ్లేషించారు. ఇటువంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు సమగ్రమైన సామర్థ్యాల పెంపు, నిరంతర సంస్కరణల ప్రక్రియలు తప్పనిసరి అని శ్రీ రాజనాథ్ చెప్పారు. తమ మంత్రిత్వశాఖ 2025ను 'సంస్కరణల సంవత్సరం' గా ప్రకటించిందని తెలియజేశారు.

సంస్కరణల గురించి మాట్లాడుతూ, 200-ఏళ్ళ పురాతన ఆయుధ ఫ్యాక్టరీలను కంపెనీలుగా పరివర్తన చేయాలన్న ఆలోచన సాహసోపేతమైన చర్య అయినప్పటికీ అవసరమైందని చెప్పారు. "నేడు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు సమర్థవంతంగా పని చేస్తూ, కొత్త అవతారంలో లాభాలను ఆర్జించే కేంద్రాలయ్యాయి. రెండు వందల ఏళ్ళ పైబడ్డ వ్యవస్థలో మార్పులు చేపట్టడమన్నది ఈ శతాబ్దపు అతి పెద్ద సంస్కరణగా లెక్కించవచ్చు" అని మంత్రి వ్యాఖ్యానించారు.

రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను రక్షణ మంత్రి వివరించారు. ప్రభుత్వ ఆధీనంలోని అయిదు రక్షణ రంగ సంస్థ (డీపీఎస్యూ)లు దేశీయంగా తయారు చేయాల్సిన వస్తువలకు సంబంధించిన అయిదు జాబితాలను విడుదల చేశాయని తెలిపారు. "ఈ అయిదు సేవల జాబితాలో ఉన్న మొత్తం రక్షణ పరికరాలు, ఆయుధ వ్యవస్థలు, డిఫెన్స్ వాహనాల సంఖ్య 509. ఇవి ఇప్పుడు భారత్‌లోనే తయారవుతాయి. అదే విధంగా, డీపీఎస్యూ జాబితాలో చేర్చిన వస్తువుల సంఖ్య 5,012. వాటిలో వ్యూహాత్మక ప్రాధాన్యమున్న లైన్ రీప్లేస్‌మెంట్ యూనిట్లు, ఉప వ్యవస్థలు, విడి భాగాలు, పరికరాలు ఉన్నాయి" అని తెలిపారు.

రక్షణ బడ్జెట్లో 75 శాతాన్ని దేశీయ సంస్థల నుంచి కొనుగోళ్లకు కేటాయించామని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దేశంలో రక్షణ పరికరాల ఉత్పత్తి 2014లో రూ. 40,000 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.1.27 లక్షల కోట్లకు చేరుకుంది. "ఈ ఏడాది రక్షణ ఉత్పత్తి రూ.1.60 లక్షలను అధిగమిస్తుంది. 2029 నాటికి రూ.3 లక్షల కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం" అని తెలిపారు.

2013-14లో మన రక్షణ ఉత్పత్తుల ఎగుమతి రూ.686 కోట్లుగా ఉంటే.. 2024-25 నాటికి రూ. 23,622 కోట్లకు చేరుకున్నాయని రక్షణమంత్రి వెల్లడించారు. "మనదేశంలో తయారైన రక్షణ ఉత్పత్తులు దాదాపు 100 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ ఏడాది మన ఎగుమతుల విలువ రూ. 30,000 కోట్లకు, 2029 నాటికి రూ. 50,000 కోట్లకు చేరుకోవాలి" అని చెప్పారు.

యువత, అంకుర సంస్థల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికతలను ప్రోత్సహించేందుకు ఐడెక్స్‌ను ప్రారంభించామని, ఇది ఎంపిక చేసిన అంకుర సంస్థలకు రూ.1.5 కోట్ల ఆర్థిక సాయం అందిస్తుందని తెలియజేశారు. ఈ చొరవ సాధించిన విజయం ద్వారా ఐడెక్స్ ప్రైమ్‌ను పరిచయం చేశామని, దీని ద్వారా అందించే ఆర్థిక సాయాన్ని రూ. 10 కోట్లకు పెంచామని తెలిపారు. వీటితో పాటు అదితి అనే కొత్త పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా అసాధారణ ఆవిష్కరణలకు రూ.25 కోట్ల వరకు ఆర్థిక సాయం లభిస్తుంది. "దేశంలో అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడమే మన లక్ష్యం. దీని కోసమే రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోద ముద్ర వేసింది. అలాగే రూ. 1,500 కోట్ల విలువైన నూతన సాంకేతికతలకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి సైతం ఆమోదించాం" అని తెలిపారు.

బలోపేతమవుతున్న దేశ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి రక్షణ మంత్రి వివరించారు. క్షిపణి సాంకేతికత (అగ్ని, బ్రహ్మోస్), జలాంతర్గాములు (ఐఎన్ఎస్ అరిహంత్), యుద్ధ విమాన వాహక నౌక (ఐఎన్ఎస్ విక్రాంత్), కృత్రిమ మేధ, డ్రోన్లు, సైబర్ రక్షణ, హైపర్ సోనిక్ వ్యవస్థలు తదితరమైన వాటితో అభివృద్ధి చెందిన దేశాలతో సమాన స్థాయికి భారత్ చేరుకొందన్నారు. "ఏరో ఇంజిన్ల తయారీ ఇప్పటికీ సవాలుగానే ఉంది" అంటూనే కావేరీ ఇంజిన్ ప్రాజెక్టు, సఫ్రాన్, జీఈ, రోల్స్ రాయిస్ వంటి అంతర్జాతీయ సంస్థలతో దేశీయ సామర్థ్యాలను పెంపొందించుకొనేందుకు జరుగుతున్న చర్చల గురించి సైతం ప్రస్తావించారు.

నౌకా నిర్మాణంలో భారత్ సాధించిన విజయాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ.. భారత నౌకాదళం, భారతీయ తీర రక్షక దళానికి చెందిన యుద్ధ నౌకల్లో 97 శాతం కంటే ఎక్కువే దేశీయ నౌకా నిర్మాణ కేంద్రాల్లో తయారవుతున్నాయని పేర్కొన్నారు. మన దేశంలో తయారైన నౌకలను మారిషస్, శ్రీలంక, వియత్నాం, మాల్దీవుల వంటి మితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

మాజీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే, మాజీ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా, మాజీ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఛీఫ్ మార్షల్ వీఆర్ చౌధరి, కార్యదర్శి (రక్షణ ఉత్పత్తులు) శ్రీ సంజీవ్ కుమార్, రక్షణ పరిశోధనాభివృద్ధి విభాగ కార్యదర్శి, డీఆర్‌డీవో ఛైర్మన్ డా. సమీర్ వి కామత్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ సంజయ్ మిత్రతో సహా ఉన్నతాధికారులు, నిపుణులు, అతిథులు పాల్గొన్నారు.

ప్రొబేషన్‌ల ఉద్యోగినులకూ ప్రసూతి సెలవులు

అమరావతి, ఏప్రిల్ 18: ఏపీలోని కూటమి ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు తీపి కబురు చెప్పింది. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉద్యోగినులు ప్రసూతి సెలవులు తీసుకున్నా ప్రొబేషన్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపింది. ఈ మేరకు ప్రసూతి సెలవులనూ డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇదివరకు రెగ్యులర్ మహిళా ఉద్యోగులకు మాత్రమే మాతృత్వ సెలవులు ఉండేవి. తాజాగా సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రభుత్వ ఉద్యోగినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

"స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో"- భారత్ చేనేత ఉత్పాదనల ఉత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌డీసీ) నోయిడాలోని తన కార్పొరేట్ కార్యాలయంలో "స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో"ను ప్రారంభించింది.ఈ ప్రదర్శనలో 13 రాష్ట్రాల చేనేత కార్మికులు పాల్గొంటున్నారు. ప్రాచీన చేనేత సంప్రదాయం పట్ల సరికొత్తగా శ్రద్ధవహించి చేనేతకారులకు వారి ఉత్పాదనలను నేరుగా వినియోగదారులకు విక్రయించడానికి ఒక అదనపు వేదికను అందించాలన్నదే ఈ ఎక్స్‌పో ధ్యేయం.

ఈ కార్యక్రమంలో 25 దుకాణాలు ముఖ్య ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. చాలా నైపుణ్యంతో తయారు చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్, మహిళలు భుజాల మీదుగా ముందువైపునకు వేసుకొనే వస్త్రాలు, దుపట్టాలు వంటి వాటిని ఈ స్టాళ్లలో ప్రదర్శిస్తున్నారు.

జౌళి కార్యదర్శి నీలమ్ శమీ రావు ఎక్స్‌పోను సందర్శించి, చేనేతకారులతో మాట్లాడారు. మన సంప్రదాయాన్ని పరిరక్షించడానికి వారు చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు."స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో, మై హ్యాండ్లూమ్ మై ప్రైడ్" ప్రదర్శన నోయిడాలోని ఎన్‌హెచ్‌డీసీ కాంప్లెక్స్, సెక్టర్ 2లో ఈ నెల 24 వరకు రోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగనుంది.

పారిశ్రామిక వాడగా మడకశిర .. కూటమి ప్రభుత్వ మంత్రుల వెల్లడి

-విరివిగా విండ్ విద్యుత్ కేంద్రాలు
-ఇప్పటికే యుద్ధ మందుగుండు సామగ్రి తయారీ సంస్థ
-పరిశ్రమలకు నిరంతర, రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా

అమరావతి, ఏప్రిల్ 18:శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర ప్రాంతాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలువురు మంత్రులు పేర్కొన్నారు. కోస్తా ప్రాంతానికి దీటుగా శ్రీ సత్యసాయి జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం మడకశిరలో పలు విద్యుత్ సబ్స్టేషన్ల ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు.

ముఖ్యంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో 2019- 24 వరకు అధికారంలో ఉన్న వైకాపా పాలన వలన అన్ని విధాలుగా నష్టం జరిగిందన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధి అనేది లేకుండా పోయిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చి, అనంతరం తిరిగి వెనక్కు వెళ్లిన సంగతిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అయితే 2024 ఎన్నికలలో విజయం సాధించి, రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అధినేతగా చంద్రబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో పారిశ్రామిక అభివృద్ధి తిరిగి గాడిన పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆయా సంస్థలు ముందుకు రావడమే నిదర్శనం అన్నారు.ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో మడకశిర ప్రాంతంలో యుద్ధ మందుగుండు సామాగ్రి అనగా తుపాకుల లో వాడే మందును తయారుచేసే పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా 2000 మెగావాట్ల విండ్ విద్యుత్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలను ఆహ్వానించడం జరిగింది అన్నారు. ఇందుకు సంబంధించి నవయుగ సంస్థను సంప్రదించి చర్చించడం జరిగిందన్నారు. కాగా ఇప్పటికే జిల్లాలో ఈహెచ్ టి సబ్ స్టేషన్ లో 18, 33/11 సబ్ స్టేషన్ 145, 33 కెవి లీడర్స్ 121, 11 కెవి అగ్రికల్చరల్ ఫీడర్స్ 396, డిటిఆర్ఎస్ 89,942, సుమారు ఒక లక్ష 43 వేల ఎనిమిది వందల తొంబై ఆరు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం పనిచేయడం ప్రారంభించామన్నారు. ఇంకా శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి, హిందూపురం ధర్మవరం పెనుకొండ రాప్తాడు మడకశిర నియోజకవర్గం 11 కొత్త 33/11 కె.వి సబ్ స్టేషన్ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు.

ఇంకా అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ కూడా చేపడుతున్నాం. 2024 25 సంవత్సరంలో 715 డిటిఆర్ఎస్ ఎరెక్ట్ చేశామన్నారు. ఆర్డీఎస్ఎస్ కింద ఓవర్ లోడ్ 33 కెవి లీడర్ బైబర్కేషన్, సగ్రేషన్ ఆఫ్ 11 కెవి ఫీడర్స్ పనులు చేస్తున్నామన్నారు. కాగా ఆర్డీఎస్ఎస్ 2 కింద 33/11 కెవి సబ్ స్టేషన్ 155 ప్రపోజ్ చేశామన్నారు. ×65 వేల గ్రూప్ టాకింగ్ సోలార్ కనెక్షన్లు? ఇదిలా ఉండగా 65 వేల రూప్ టాప్ సోలార్ కనెక్షన్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు. పీఎం కోసం కింద ఈ జిల్లాలో 23 సబ్ స్టేషన్ లో పరిధిలో లీడర్ లెవెల్ సోలార్జేషన్ చేపడుతున్నామని మంత్రులు తెలిపారు. సమావేశంలో హిందూపురం ఎంపీ పార్థసారథి, మడచర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేవ్స్-2025 'క్రియేట్ ఇన్ ఇండియా' యాంటీ పైరసీ చాలెంజ్‌లో తుదిపోటీలకు ఏడుగురి ఎంపిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: వేవ్స్ (ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు)-2025 'క్రియేట్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యాంటీ-పైరసీ చాలెంజ్‌లో తుది పోటీలకు ఎంపికైన అభ్యర్థులను ప్రకటించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మే 1నుంచి 4 వరకు ముంబయిలో వేవ్స్ సదస్సు నిర్వహిస్తోంది.

వేలిముద్రలు, ప్రామాణిక చిహ్నాల (వాటర్ మార్కులు) వినియోగంలో సాంకేతిక పురోగతి లక్ష్యంగా ప్రారంభించిన యాంటీ పైరసీ చాలెంజ్‌కు పరిశ్రమ, అభ్యర్థుల నుంచి అద్భుత స్పందన లభించింది. గతేడాది సెప్టెంబరు 12న ప్రారంభించిన ఈ చాలెంజ్ ప్రధాన లక్ష్యం - డిజిటల్ పైరసీపై పోరాటంలో 'మేక్ ఇన్ ఇండియా' సాంకేతికతలను ప్రోత్సహించడం. ఈ పోటీలో 1,600 మందికి పైగా నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా అంకుర సంస్థలు, సాంకేతిక, పరిశోధన సంస్థలు, విద్యార్థుల నుంచి 132 సూచనలు అందాయి. వివిధ దశల్లో నిశిత పరిశీలనలు, మూల్యాంకనం అనంతరం 15 సూచనలను ఎంపిక చేశారు. ప్రస్తుతం గౌరవ న్యాయ నిర్ణేతల బృందం క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం.. డిజిటల్ కంటెంట్ భద్రతపై ఉత్తమ ఆవిష్కరణలకు గాను తుదిపోటీలకు ఏడుగురు ఎంపికయ్యారు.

ముంబయిలోని జియో సెంటర్‌లో మే 1 నుంచి 4 వరకు జరగనున్న ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)- 2025 సందర్భంగా ఈ ఏడుగురు తుది పోటీదారులు తమ ఆవిష్కరణలను న్యాయ నిర్ణేతల బృందం, ప్రేక్షకుల ఎదుట ప్రదర్శిస్తారు. సదస్సు గ్రాండ్ ఫినాలెలో విజేతలను సత్కరిస్తారు.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మీడియా, వినోద రంగంలో డిజిటల్ కంటెంట్ భద్రత, సమగ్రత, ప్రామాణికతను రక్షించడం ముఖ్యమైనదేనా లేనంత అత్యావశ్యకం. డిజిటల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో పైరసీ, అనధికారిక పంపిణీ, కంటెంట్‌ను తారుమారు చేయడం వంటి ప్రమాదాలు పెరిగాయి. కంటెంట్ సృజనకారులు, పంపిణీదారులు, హక్కుదారులకు ఇది సవాలు విసురుతోంది.

2024లో భారత్‌లో 9 కోట్ల మంది వినియోగదారులు ఆన్‌లైన్ వీడియో పైరసీని వినియోగించారని మీడియా పార్టనర్స్ ఆసియా నివేదిక అంచనా వేసింది. ఇది దాదాపు 1.2 బిలియన్ డాలర్ల మేర నష్టాలకు కలిగించగలదు. బలమైన పైరసీ నివారణ చర్యలను ప్రభావవంతంగా అమలు చేయకపోతే, 2029 నాటికి ఈ సంఖ్య 15.8 కోట్ల వినియోగదారులకు పెరగవచ్చు.

పైరసీని గుర్తించి, నివారించి, తమ మేధో సంపత్తి హక్కుల అమలు కోసం హక్కుదారుల, ప్రసారకులు సాంకేతిక ఆవిష్కరణలపై ఎక్కువగా ఆధారపడతారు. అయితే, ప్రధాన పైరసీ సైట్లు, సర్వీసుల వెనుక ఉన్న నేరస్తుల ముఠాలు ఆ సాంకేతికతల మౌలిక వ్యవస్థలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటిని గందరగోళ పరుస్తున్నాయి. దాంతో పైరసీ గుర్తింపు గతంలో కన్నా మరింత క్లిష్టతరమవుతోంది.ఫింగర్ ప్రింటింగ్, వాటర్ మార్కింగ్ సాధనాల్లో సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించేలా రూపొందించిన ఈ పోటీ.. దేశ డిజిటల్ వ్యవస్థలో భద్రత ఆవశ్యకత పెరుగుతున్నదనేందుకు నిదర్శనం.

భారత్ తన డిజిటల్ భవితను భద్రపరచుకోవడంలో, కీలకమైన సాంకేతిక రంగంలో స్వదేశీ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో యాంటీ పైరసీ చాలెంజ్ కీలకమైన కార్యక్రమం.వేవ్స్‌లో భాగంగా సీఐఐ నిర్వహిస్తున్న ఈ పోటీకి ఐపీహౌజ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హాక్ 2 స్కిల్ సహకారాన్ని అందిస్తున్నాయి. ఈ పోటీల మూల్యాంకన ప్రక్రియలో, సంబంధిత రంగాన్ని కార్యక్రమంలో నిమగ్నం చేయడంలో ఇవి కీలకపాత్ర పోషించాయి.

మీడియా, వినోద రంగాల్లో కీలకమైన కార్యక్రమం తొలి ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)ను ముంబయిలో మే 1 నుంచి 4 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. మీరు సంబంధిత రంగంలో నిపుణులైనా, పెట్టుబడిదారులైనా, సృజనకారులైనా, ఆవిష్కర్తలైనా... అనుసంధానం, భాగస్వామ్యం, ఆవిష్కరణలతో మీడియా, వినోద రంగంలో ప్రతిభను చాటుకునేందుకు అత్యున్నత అంతర్జాతీయ వేదికగా ఈ సదస్సు నిలుస్తుంది.

భారతీయ సృజన శక్తిని వేవ్స్ విస్తృతంగా చాటబోతోంది. కంటెంట్ సృజన, మేధో సంపత్తి, సాంకేతిక ఆవిష్కరణల నిలయంగా దేశ స్థానాన్ని మరింత సుస్థిరం చేయనున్నది. సమాచార ప్రసారం, ముద్రణ మాధ్యమాలు, టీవీ, రేడియో, సినిమా, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, సంగీతం, ప్రకటనలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వేదికలు, ఉత్పాదక కృత్రిమ మేధ, అగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్), ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్) వంటి పరిశ్రమలు, రంగాలపై దృష్టి సారించారు.

గగన్‌యాన్ తయారీ, ఐఎస్ఎస్ మిషన్ మరియు వేసవి ప్రయోగాలతో భారతదేశ అంతరిక్ష కలలు మరింతగా ఎగురుతున్నాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: భారతదేశం తన అంతరిక్ష ప్రయాణంలో ఒక నిర్ణచనాత్మక అధ్యాయాన్ని

ధరణి చట్టంతో రైతుబంధుని కొట్టేశారు- బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రి పొంగులేటి

ములుగు, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పినందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అసెంబ్లీలో భూభారతి చట్టం పెట్టినప్పుడు టిఆర్ఎస్ నేతలు తీరును రాష్ట్ర ప్రజలందరూ పరిశీలించారన్నారు. మీరు చట్టం చేసినప్పుడు ఇలాంటి రెవెన్యూ సదస్సును పెట్టరా..? 2020లో కనీసం రెవెన్యూ సదస్సులో కూడా పెట్టలేని చట్టాన్ని మీరు తెచ్చారని బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ములుగు జిల్లా వెంకటాపురంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీతక్కలు నేడు లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం మంత్రి పొగులేటి మాట్లాడుతూ, గతంలో ఉన్న తొమ్మిది లక్షల 50 వేల అప్లికేషన్ల సమస్యలను పరిష్కరించే విధంగా ఈ భూభారతి చట్టం వ్యవహరిస్తుందని తెలిపారు. గతంలో సాగులో రైతులు ఉంటారు కానీ.. పట్టా పాస్ పుస్తకంలో మాత్రం పింక్ షర్టు వేసుకున్న వాళ్ళ పేర్లు పాస్ పుస్తకంలో ఉంటుందన్నారు.

ఇలా రైతుబంధు కొట్టేసేందుకు ధరణి చట్టాన్ని అప్పుడు తీసుకొచ్చారని అన్నారు. మీ భూముల సమస్యలను మహిళలు మంగళ సూత్రాలు అమ్ముకొని హైకోర్టు వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ భారతి చట్టం చేస్తుందని అన్నారు. రెవెన్యూ అధికారులే మీ గ్రామానికి వస్తారు సమస్య అక్కడే పరిష్కరిస్తారన్నారు. గతంలో దొర పెట్టిన పార్ట్ ః లో 18 లక్షల ఎకరాల భూములు పేదలవే ఉన్నాయని, ఎవరో ఒకరు తప్పు చేశారని విఆర్వో వ్యవస్థను తీసేసిన పెద్దమనిషి కేసీఆర్ అంటూ ఎద్దేవా చేసారు.

రెవెన్యూ గ్రామాల్లో వస్తున్న సమస్యలను పరిష్కరించేలాగా రెవెన్యూ అధికారుల నియామకాలు చేపడుతున్నామని.. ఏ చట్టం చేసిన పేదలకు ఉపయోగపడేలాగా ఉండాలని ఆయన అన్నారు.

ఒక చట్టం కనీసం 50 ఏళ్ళు 70 ఏళ్ళు ఉండేలాగా ఉంటుందని, 2020లో చేసిన చట్టం 3 ఏళ్లలోనే ఆ చట్టం ముగిసిపోయిందంటే ఆ చట్టం లో ఎంత లోపాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి కళ్ళలో నీళ్లు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీదనే ఉందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని నాలుగోడల మధ్యలో రూపొందించారని మంత్రి అన్నారు. వారి అవసరం కోసం ఈ చట్టాన్ని తెచ్చుకున్నారని విమర్శించారు. కానీ, భూభారతి చట్టం ప్రజల మధ్య రూపొందింది ప్రజల కోసం తయారైన చట్టాలని.. మా స్వార్థం కోసం నాయకుల కోసం తయారైన చట్టం భూభారతి కానే కాదని అన్నారు.

ఎమ్మార్వో తప్పు చేస్తే ఆర్డిఓ కి, ఆర్డిఓ తప్పు చేస్తే అడిషనల్ కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ తప్పు చేస్తే కలెక్టర్ కి చెప్పవచ్చు. ఒకవేళ కలెక్టర్ కూడా తప్పు చేస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ట్రిబునల్ కూడా అందుబాటులోకి తేబోతున్నామని అన్నారు. సరిహద్దులతో భూములను రికార్డు చేసేలా ఈ భూభారతి చట్టం రూపొందిందని, సర్వేయర్లు లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు 6000 మంది సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చామని తెలిపారు. ధరణి చట్టానికి నియమ నిబంధనలు లేవు కానీ.. భూభారతి చట్టానికి నియమ నిబంధనలు నియమించామన్నారు. భూభారతి చట్టంలో ఏమన్నా లోపాలు ఉంటే వాటిని సరి చేసుకోవడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి భేషదాలు లేవని, దొరవారి లాగా చేసిన తప్పులు కప్పిపుచ్చుకున్న ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయదని అన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భూభారతి చట్టం అమలులో పైలెట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపురం ఎంపిక చేయడం రెవెన్యూ మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూమి అనేది ఒక ఆత్మబలం, ఒక ఆదాయం.. గత ప్రభుత్వం ధరణి పేరుతో దగా చేసిందని అన్నారు. గతంలో నిజమైన రైతులకు గత ప్రభుత్వంలో పట్టాలు కాకుండా నష్టం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో అధికారులను వాడుకొని బీఆర్ఎస్ నాయకులు వాళ్ల పేరు మీద భూములను ఎక్కించుకున్నా సందర్భాలు ఉన్నాయి. పేదవారిని ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే గత పాలకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. ప్రజలకు ఏమి దక్కలో అది దక్కేలా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మంత్రి అన్నారు. మహిళలకు ఇవ్వాల్సిన 3,000 కోట్ల వడ్డీని ఎగకొట్టి పోయారని, అవన్నీ మేము ఇస్తున్నామన్నారు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారు? ఎవరు దోచుకున్నారో ఆలోచించండి అంటూ మంత్రి మాట్లాడారు.

ఇదే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. రైతు కోసం ఆలోచించిన అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పటికీ రైతు మనసులో నిలిచిపోయారని ఆవిడ అన్నారు. ధరణి పేరుతో పోర్టల్ పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకొస్తే.. అలా మిగిలిన భూములన్నిటిని ధరణి పేరుతో నేతలు వాళ్ల పేరు మీద ఎక్కించుకున్నారు..

కేసీఆర్ రైతుల గురించి తప్ప మిగిలిన అన్ని ఆలోచించేవారని వ్యాఖ్యానించారు. రైతులకు సంబంధించిన ఎకరాలకు ఎకరాల భూములు లాక్కున్న ఘనత గత ప్రభుత్వానికి దక్కిందని ఆమె వ్యాఖ్యానించారు.గతంలో రైతులు కోల్పోయిన భూములను వారికి అందించేందుకే ఈ భూభారతి చట్టం అందుబాటులోకి వచ్చిందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి లో ఎవరికి న్యాయం జరగలేదని అన్నారు.

భూభారతి చట్టం అమలులో పుట్టుకొచ్చే దళారుల పైనా అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. ఏ కొత్త చట్టం తీసుకొచ్చిన కొందరు దళారులు తయారవుతారు.. దళారులను నమ్మకండి నేరుగా ప్రభుత్వ అధికారులకే మీ సమస్యలు తెలపండి.. భూభారతి చట్టం ద్వారా మీ సమస్యలు పరిష్కారం అవడానికి అవకాశం ఉంది.. భూభారతి చట్టంలో డబ్బులకు ఆస్కారం లేకుండా, లంచాలకు చోటు ఇవ్వకండని ఆమె అన్నారు.

అవినీతి వెలుగులోకి వస్తుందంటే..డ్రామాలకి తెరలేపుతోన్న వైసిపి

-వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్

అమరావతి ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అక్రమాలు, అవినీతి బయట పడుతుండటంతో వైసిపి కుట్రలు చేస్తుందని వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. తమ అవినీతి వెలుగులోకి వస్తుందంటే..డ్రామాలకి వైసిపి తెరలేపుతోందని అన్నారు. సత్యసాయి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..సిట్, ఈడి కేసులు ఎదుర్కొంటున్న సమయంలో..సున్నిత అంశాలపై రచ్చ చేయడం వైసిపికి అలవాటుగా మారిందని విమర్శించారు. హిందూ ధర్మంపై నమ్మకం లేనివారు?టిటిడి సొమ్ము కాజేసిన వారు ఇలాంటివి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్ల అంశం వెలుగులోకి వస్తుండటంతో వైసిపి డ్రామాలని, దొంగ ఓట్ల వెనుక భూమన అభినయరెడ్డి హస్తం ఉందన్నారు. లడ్డూ కల్తీ కేసులు నిజాలు బయటికి వస్తున్నాయని సత్యకుమార్ పేర్కొన్నారు.

రాజకీయాలు తప్ప.. బిజెపికి అభివృద్ధి పట్టదు

-బిజెపి నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారు..

-బిజెపి పార్టీపై టీపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్



హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిజెపి పార్టీపై టీపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఫైరయ్యారు. కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. బిజెపికి అభివృద్ధి పట్టదని విమర్శించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. బిజెపి నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారు? ప్రశ్నించారు.వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నన్నం బియ్యం ఇస్తున్నామని.. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? నిలదీశారు. బిజెపి ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రాల్లో మోదీ ఫొటో పెట్టుకోవాలని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.కాగా, హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎందుకు పోటీచేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతూ బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్‌కు ఉందా.. అని ఆయన ప్రశ్నించారు. తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు.

ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారం కేసులో కీలక మలుపు

- యువతిపై అత్యాచారయత్నం అవాస్తవమని తేల్చిన పోలీసులు

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. గత నెలలో ఎంఎంటిఎస్ రైలులో తనపై అత్యాచారయత్నం జరిగిందని.. దాని నుంచి తప్పించుకొనే క్రమంలో రైలు నుంచి దూకినట్లు యువతి వెల్లడించింది. అయితే యువతిపై అత్యాచారయత్నం అవాస్తవమని పోలీసులు తేల్చారు. రైల్వే పోలీసులను యువతి తప్పుదారి పట్టించిందని విచారణలో నిర్ధారణ జరిగింది. ఎంఎంటిఎస్‌లో రీల్స్ చేస్తూ.. యువతి జారిపడినట్లు తేలింది. వాస్తవాన్ని దాచి పెట్టి.. తనపై అత్యాచారయత్నం జరిగిందని యువతి నమ్మించింది. దర్యాప్తులో 300లకు పైగా సిసిటివి కెమెరాలను రైల్వే పోలీసులు పరిశీలించారు. దాదాపు 120 మంది అనుమానితులను ప్రశ్నించారు. అనంతరం యువతిపై అత్యాచారయత్నం జరగలేదని రైల్వే పోలీసులు తేల్చారు.

రక్షణ కార్యదర్శి రెండు రోజుల యుకె పర్యటనను ముగించారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:రక్షణ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ఏప్రిల్ 16?17, 2025 వరకు లండన్‌లో రెండు రోజుల పర్యటనను ముగించారు, యునైటెడ్ కింగ్‌డమ్‌తో వార్షిక ద్వైపాక్షిక రక్షణ సంభాషణ కోసం ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన 24వ భారతదేశం-యుకె రక్షణ సంప్రదింపుల బృంద సమావేశానికి రక్షణ శాఖ శాశ్వత అండర్ సెక్రటరీ శ్రీ డేవిడ్ విలియమ్స్‌తో కలిసి అధ్యక్షత వహించారు.

రెండు వక్షాలు అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ మరియు ప్రపంచ భౌగోళిక రాజకీయ దృశ్యాన్ని సమీక్షించాయి మరియు రక్షణ సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి వారి భాగస్వామ్య నిబద్ధతను పునరుద్ఘాటించాయి. 2021లో ప్రకటించిన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు రెండు దేశాల మధ్య సహకారాన్ని నడిపించే 2030కి రోడ్‌మ్యాప్ సందర్భంలో చర్చలు జరిగాయి. రక్షణ కార్యదర్శి జఐ జాతీయ భద్రతా సలహాదారు శ్రీ జోనాథన్ పావెల్‌తో కూడా సంభాషించారు, త్రి-సేవా సైనిక నిశ్చితార్థాలను విస్తరించడం మరియు రెండు దేశాల రక్షణ పరిశ్రమల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిగాయి.

యుకె ఇండియా బిజినెస్ కౌన్సిల్ నిర్వహించిన ఇండియా-యుకె డిఫెన్స్ ఇండస్ట్రీ రౌండ్ టేబుల్‌లో పాల్గొన్నవారిని ఉద్దేశించి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ప్రసంగిస్తూ, నావికా వ్యవస్థలు, డ్రోన్‌లు, నిఘా, రక్షణ స్థలం మరియు విమానయానం వంటి కీలక రక్షణ రంగాలలో భారతీయ స్టార్టప్‌ల పెరుగుతున్న సామర్థ్యాలను హైలైట్ చేశారు. ఖర్చుతో కూడుకున్న మరియు అత్యాధునిక పరిష్కారాలను అందించగల వారి సామర్థ్యాన్ని గుర్తించి, ఈ చురుకైన ఆవిష్కర్తలతో భాగస్వామ్యాలను అన్వేషించాలని ఆయన యుకె కంపెనీలను ప్రోత్సహించారు.

భవిష్యత్ పరిశ్రమ నిశ్చితార్థానికి మార్గనిర్దేశం చేయడానికి పారిశ్రామిక సహకార రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేయడానికి భారతదేశం యుకె రక్షణ మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేస్తోందని రక్షణ కార్యదర్శి అన్నారు. ఉత్తరప్రదేశ్ మరియు తమిళనాడులోని భారతదేశం యొక్క అంకితమైన డిఫెన్స్ కారిడార్‌లలో పెట్టుబడి పెట్టాలని ఆయన యుకె సంస్థలను ఆహ్వానించారు, అక్కడ వారు రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవచ్చు.

టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోడీ టెలిఫోన్ సంభాషణ

-టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అవకాశాలను మేము చర్చించాం: మోడీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది ఆఖరులో ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది. మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది. అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

భారతదేశం రక్తహీనతకు వ్యతిరేకంగా పోరాటం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద కౌమార జనాభాకు నిలయం. ఇది లక్షలాది మందిని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు మరియు యుక్తవయస్కులను ప్రభావితం చేస్తున్న రక్తహీనతకు వ్యతిరేకంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రజారోగ్య ప్రచారాలలో ఒకటిగా కూడా నాయకత్వం వహిస్తుంది. ప్రధానంగా ఇనుము లోపం వల్ల కలిగే రక్తహీనత, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిల ఫలితంగా వస్తుంది, ఇది ముఖ్యమైన అవయవాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళ్ళే రక్తం సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.ళి1ఠి ఫోలేట్, విటమిన్ బి12 మరియు విటమిన్ ఎ లోపాలు రక్తహీనతకు ఇతర పోషక కారణాలు.ళి2ఠి దీని విస్తృత ప్రాబల్యం పోషకాహార లోపం, ప్రారంభ దశలోనే గర్భాలు, తగినంత ప్రసూతి సంరక్షణ లేకపోవడం మరియు ఇనుము అధికంగా ఉండే ఆహారాలకు పరిమిత ప్రాప్యత కారణంగా ఉంది, ఇది తక్షణ మరియు నిరంతర చర్యను కోరుకునే ప్రజారోగ్య సవాలుగా మారింది.

రక్తహీనత నివారించదగినది మరియు చికిత్స చేయగలది, మరియు గత రెండు దశాబ్దాలుగా, భారత ప్రభుత్వం దీనిని ఎదుర్కోవడానికి బలమైన, లక్ష్యంగా చేసుకున్న చర్య తీసుకుంది. 1998?99లో రెండవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS--2)తో ఒక ముఖ్యమైన మలుపు వచ్చింది, ఇది రక్తహీనత ముక్త్ భారత్ (ఏఎంబి) వంటి మైలురాయి కార్యక్రమాలకు మార్గం సుగమం చేసింది. నేడు, ంఓ అన్ని వయసుల వారికి ఐరన్-ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్, నులిపురుగుల నివారణ, బలవర్ధకమైన పోషకాహారం మరియు ప్రవర్తన మార్పు కమ్యూనికేషన్ వంటి సమగ్ర వ్యూహం ద్వారా ఏటా లక్షలాది మందికి చేరుకుంటుంది.

తల్లి మరియు పిల్లల ఆరోగ్యాన్ని కౌమార పోషకాహారం మరియు పాఠశాల ఆధారిత విస్తరణతో అనుసంధానించడం ద్వారా, భారతదేశం తరాల మధ్య పోషకాహార లోపాన్ని చురుకుగా దెబ్బతీస్తోంది. ఈ స్థిరమైన, సమాజ ఆధారిత విధానం బాలికలు, గర్భిణీలు మరియు పాలిచ్చే మహిళలు మరియు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల ఫలితాలను మారుస్తుంది - భారతదేశాన్ని ఆధారాల ఆధారిత, సమగ్ర ప్రజారోగ్య ఆవిష్కరణలో ప్రపంచ నాయకుడిగా ఉంచుతుంది.

భగవద్గీతకు యునెస్కో గుర్తింపు..పవన్ కల్యాణ్ హర్షం

అమరావతి, ఏప్రిల్ 18:భారత దేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు.భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలాలి

హైదరాబాద్, ఏప్రిల్ 18:ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించతలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. మల్లాపూర్ మండలం కుస్తాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సభకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించారని గుర్తు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ సభకు తరలివచ్చి కేసీఆర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు కాటిపల్లి ఆదిరెడ్డి, దేవ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

-స్పష్టం చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎందుకు పోటీచేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతూ బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్‌కు ఉందా? అని కిషన్ రెడ్డి అడిగారు. తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

కృష్ణానదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి

అమరావతి, ఏప్రిల్ 18:బాపట్ల జిల్లా పెనుమూడిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కృష్ణానదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందారు. నదిలో కొట్టుకుపోతున్న మరో ముగ్గురిని స్థానికులు కాపాడారు. పోలీసుల కథనం ప్రకారం.. భట్టిప్రోలు మండలం వేమవరానికి చెందిన 30 మంది నిన్న మధ్యాహ్నం 3 గంటలకు మతమార్పిడి కోసం పెనుమూడిలోని కృష్ణానది వద్దకు వచ్చారు. నదిలో దిగి బాప్టిజం తీసుకుంటున్న సమయంలో పెనుమాల దేవదాసు, తలకాయల గౌతమ్, పెనుమాల సుధీర్‌బాబు, పెనుమాల హర్షవర్ధన్, పెనుమాల రాజా నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు

ముంబైలో వేవ్స్‌పై సమీక్షా సమావేశానికి కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్ మురుగన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) 2025 కోసం కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్ మురుగన్ ఈరోజు ముంబైలో జరిగిన సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో భారత ప్రభుత్వం మరియు మహారాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారులు పాల్గొన్నారు. వేవ్స్ యొక్క నాలుగు స్తంభాలైన బ్రాడ్‌కాస్టింగ్ మరియు ఇన్ఫోటైన్‌మెంట్, AVGC-XR డిజిటల్ మీడియా మరియు ఇన్నోవేషన్ మరియు ఫిల్మ్ కింద వివిధ కార్యకలాపాల పురోగతిని ఈ సమావేశంలో చర్చించారు. వేవ్స్ బజార్, వేవ్స్, భారత్ పెవిలియన్, క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజెస్ మరియు ఇతర కార్యక్రమాల కింద చేపడుతున్న పనులను అంచనా వేసి, ముందుకు సాగే మార్గాన్ని చర్చిం చారు. వివిధ విభాగాలకు చెందిన నోడల్ అధికారులు సన్నాహాల పురోగతి గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా శ్రీ ఎల్ మురుగన్ సమ్మిట్ వేదిక వద్ద కార్యక్రమ క్షేత్ర సన్నాహాలను కూడా అంచనా వేశారు. మీడియా & ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి ఒక మైలురాయి కార్యక్రమం అయిన మొదటి వరల్డ్ ఆడియో విజువల్ & ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ ను భారత ప్రభుత్వం మే 1 నుండి 4, 2025 వరకు మహారాష్ట్ర లోని ముంబైలో నిర్వహిస్తుంది.

మీరు పరిశ్రమ నిపుణుడు, పెట్టుబడిదారుడు, సృష్టికర్త లేదా ఆవిష్కర్త అయినా, ఓడఇ ల్యాండ్‌స్కేప్‌కు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, ఆవిష్కరణలు చేయడానికి మరియు దోహదపడటానికి సమ్మిట్ అంతిమ ప్రపంచ వేదికను అందిస్తుంది. WAVES భారతదేశం యొక్క సృజనాత్మక బలాన్ని పెంచడానికి, కంటెంట్ సృష్టి, మేధో సంపత్తి మరియు సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా దాని స్థానాన్ని విస్తరించడానికి సిద్ధంగా ఉంది. బ్రాడ్‌కాస్టింగ్, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఫిల్మ్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, సౌండ్ అండ్ మ్యూజిక్, అడ్వర్టైజింగ్, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, జనరేటివ్ ంఎ, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ంఖీ), వర్చువల్ రియాలిటీ (ఎఖీ) మరియు ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (చీఖీ) వంటి పరిశ్రమలు మరియు రంగాలపై దృష్టి సారించింది.

టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

తిరుపతి ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదైంది. టిటిడి గోశాలలో గోవుల మరణాలపై భూమన అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. భానుప్రకాష్‌రెడ్డి ఫిర్యాదుతో భూమనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బిఎన్‌ఎస్ 353 క్లాజ్ 1, 299, 74 ఐటి యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి గోశాలలో గోవుల మృతిపై భూమన కరుణాకర్ రెడ్డి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పాటు టిటిడిపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరుపాలి

-ప్రధాని మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రధాని మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధానిగా తన చిత్తశుద్ధి, బాధ్యతను నిరూపించుకోవాల్సిన సమయం ఇది. కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. హెచ్‌సీయూలో జరిగిన విధ్వంసం విషయంలో మోదీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. హెచ్‌సీయూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసంపై ప్రధాని మోదీ మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలి. కంచగచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం. కాంగ్రెస్ చేసిన ఆర్థిక మోసంపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ, ఆబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐఓలకు ఆధారాలతో సహా తెలియజేశాం. ఆర్థిక అవకతవకలు జరిగినట్టు కేంద్ర సాధికార కమిటీ కూడా నిర్ధారించింది. స్వతంత్ర విచారణ చేయాలని కేంద్ర సాధికార కమిటీ సూచించింది. ఆర్థిక అక్రమాలపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి .నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. నిస్సిగ్గుగా, అక్రమంగా పర్యావరణ విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉంది. కంచగచ్చిబౌలిలో రూ.10 వేల కోట్ల ఆర్థిక అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలి. ప్రధానిగా పర్యావరణ పరిరక్షణ, నిర్వహణపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాదని, కుమ్మక్కు రాజకీయాలు చేయడం లేదని నిరూపించుకోవాలి.

ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు వెంగల శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి రూ.25వేల పింఛన్ మంజూరు చేయాలని, అలాగే సంక్షేమ బోర్డు ద్వారా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈనెల 21 వ తేదీన హైదరాబాద్ లో ప్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం ప్లీనరీకి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు వెంగల శ్రీనివాస్, ఉద్యమకారుల పోరం రాష్ట్ర నాయకులు ఆకునూరి శంకరయ్య, వి భాస్కర్, కందుకూరి రామ గౌడ్, వెంగళ లక్ష్మణ్, మామిడాల రమణ, బింగి ఇజ్జగిరి, పోరండ్ల రమేష్, సిరిపురం గంగారాజం, వేముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కూలీ మృతి

నిజామాబాద్, ఏప్రిల్ 18:ఇటుక బట్టీల వద్ద విద్యుత్ షాక్ తో కూలి మృతి చెందిన ఘటన జగనత్ పల్లి తాండ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక కూలీలు, ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కల్లాలి గ్రామానికి చెందిన గజానన్ (20) కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని జగనాథ్ పల్లి తాండ శివారులో ఇటుక బట్టీల వద్ద కూలిగా పని చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నాలుగు గంటల సమయంలో ఇటుక బట్టీల దగ్గర విద్యుత్ బల్బు రాకపోవడంతో దానిని సరి చేసే క్రమంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయారు. దీంతో అక్కడే పని చేస్తున్న స్థానిక కూలీలు గమనించి బాన్సువాడ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలోనే మృతి చెందారు. ఇటుక బట్టి యజమాని నిర్లక్ష్యం వల్లే మృతి చెందారని స్థానిక కూలీలు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

రజతోత్సవ సభ వైపే ప్రపంచం చూపు : ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్, ఏప్రిల్ 18:అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో? ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు వేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారథి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, గుడిపూడి గోపాల్‌రావు, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, పూస మధు, గారె నర్సయ్య, రంగారెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, కుందూరు రాంచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ దారుణ హత్య..

-నల్లమల్ల అడవిలో ప్లాస్టిక్ కవర్ లో శవం

నంద్యాల ఏప్రిల్ 18: ఓ కానిస్టేబుల్ దారుణ హత్యకు గురైన ఘటన జిల్లాలో సంచలనం కలిగించింది. నంద్యాల నుంచి గిద్దలూరు వెళ్లే నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న పచ్చర్ల గ్రామం వద్ద కానిస్టేబుల్ శవం దొరకటం తీవ్ర సంచలనం కలిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పెద్దకంబలూరు గ్రామానికి చెందిన ఏపీఎస్పీ డిపార్ట్మెంట్ అక్టోపస్ పోలీస్ కానిస్టేబుల్ ఫరూక్ దారుణ హత్యకు గురయ్యాడని పోలీసులు తెలిపారు.

నాలుగు రోజుల క్రితమే కానిస్టేబుల్ను చంపేసి బ్లూ కవర్లో చుట్టేసి పచ్చర్ల దగ్గర పడేసినట్ల సమాచారం. మంగళగిరి మంగళగిరి హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిసున్నాడు. సొంత ఊరు రావడానికి మూడు రోజులకు సెలవు తీసుకున్న కానిస్టేబుల్. సెలవుల తర్వాత విధులకు హాజరు కాకపోవడంతో పోలీసు శాఖ విచారించింది.

ఇంటి దగ్గరికి రాకపోవటము డ్యూటీలో లేకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో నంద్యాల జిల్లా పచ్చర్ల సమీపంలో గల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లో కట్టిన శవము దొరికింది. ఎక్కడో చంపివేసి ప్లాస్టిక్ కవర్లో తీసుకువచ్చి పచ్చర్ల గ్రామంలోని లోయ దగ్గర పడవేశారు అని అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేయడం విశేషం.

ఈ శవం కానిస్టేబుల్ ఫరూక్ ది కావడం విశేషం.హత్యకు గల కారణం వివాహేతర సంబంధాల లేక మరి ఏమైనా ఇతర కారణాల అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బంధువులు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన న్యాయవాది కోవూరి

సంగారెడ్డి ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంగారెడ్డి బార్ అసోసియేషన్ అన్యువల్ డే వేడుకల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన-న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. సంగారెడ్డి జిల్లా, ఎల్.ఎన్ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కమిటీని మరియు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ యొక్క వేడుకలను సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ప్రధాన న్యాయమూర్తులు, జీపీలు పీపీలు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు మహిళ న్యాయవాదులు అందరూ కలిసి సంగారెడ్డి బార్ అసోసియేషన్ గొప్పతనాన్ని, ఘనతను తెలియజేస్తూ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం అన్యువల్ డే సెలబ్రేషన్ వేడుకలను ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు.

వయోవృద్ధుని వైద్యానికి వెస్సో ట్రస్ట్ ఆర్థిక సహాయం

తూర్పు గోదావరి జిల్లా ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ధవళేశ్వరంకు చెందిన మందరపు సీతారామ్ (67) గతంలో మోటార్ మెకానిక్‌గా జీవనోపాధి సాగించారు. గుండె సంబంధిత సమస్యల కారణంగా వృత్తిని వదిలివేసి రెండు సంవత్సరాల క్రితం ఏంజియోప్లాస్టీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన మందులు సకాలంలో వాడలేక పోయారు. దీని ఫలితంగా గతంలో చికిత్స చేసిన రెండు వాల్వులు దెబ్బ తినడంతో పాటు మరో వాల్వ్ కూడా పూర్తిగా పని చేయకుండా పోయింది. దీనివల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారి అత్యవసరంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ పథకం కింద కవర్ కాని అనేక అదనపు ఖర్చులు రావడంతో ఆయన బంధువుల సహాయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆయన బంధువుల ఇంట్లో అద్దె లేకుండా నివసిస్తున్నారు. రెండు ప్రధాన హృదయ శస్త్రచికిత్సల అనంతరం కూడా అవసరమైన మందులు కొనలేని పరిస్థితిలో ఆయన ఉన్నారు. అంతేగాక, రెగ్యులర్ ల్యాబ్ టెస్టులు చేయించుకోవడం కూడా ఆయనకు సాధ్యం కావడం లేదు! ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి బైపాస్ సర్జరీ తర్వాతి చికిత్సకు కావలసిన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయవలసిందిగా ఆయన కోరగా, వెస్సో ట్రస్టీలు స్పందించి ఆయన వైద్యానికి అర్థిక సహాయంగా 42,500/-ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న సీతారామ్ కు తమ తమ విరాళాలు అందజేసి ఆపన్న హస్తము అందించిన గౌరవదాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి..

ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు నరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే చరిత వెంకటరెడ్డి వెంకటరెడ్డి తో పాటు గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు.

కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 మెగా వాట్స్, సౌర, 1,000 మెగావాట్స్ పవన మరియు 1,680 మెగా వాట్స్ పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు.

గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు.

విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్కబ్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ నందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు.

స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ డిమాండ్‌పై నరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో, పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ప్రతినిధులతో పాటు కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (పనితీరును డాక్టర్ మన్సుఖ్ మాండవియ సమీక్షించారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:కేంద్ర కార్మిక ఉపాధి మరియు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ ఈరోజు జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఆఉఓ) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, దాని పనితీరును సమీక్షించారు మరియు మైనింగ్ రంగంలో ప్రభావవంతమైన భద్రతా పద్ధతులను కొనసాగింపును నిర్ధారించారు. భారతదేశ గని భద్రతా చట్రాన్ని అంచనా వేయడం మరియు బలోపేతం చేయడం ఈ పర్యటన లక్ష్యం, దేశవ్యాప్తంగా మైనర్ల సంక్షేమాన్ని కాపాడటానికి కీలకమైన కార్యక్రమాలు అమలులో ఉన్నాయని నిర్ధారించడం.

కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన జాయింట్ సెక్రటరీ శ్రీమతి దీపికా కచ్చల్, ఇతర అధికారులతో పాటు DGMS కూడా వచ్చారు. DGMS ప్రధాన కార్యాలయంలో జరిగిన సమగ్ర సమీక్షా సమావేశంలో DGMS డైరెక్టర్ జనరల్ శ్రీ ఉజ్వల్ తాహ్ అధికారికంగా స్వాగతం పలికారు, ఆ తర్వాత ఆఉఓ నిర్మాణం, లక్ష్యాలు, సామర్థ్య నిర్మాణం మరియు కార్యాచరణ చట్రాన్ని హైలైట్ చేసే ప్రజెంటేషన్ ఇచ్చారు. మైనింగ్ రంగంలో వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాల తో సుపరిపాలన మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు. DGMS అధికారుల సాంకేతిక అప్‌గ్రేడ్‌ను పెంచడానికి, తద్వారా పరిశ్రమ మరియు గనులలో పనిచేసే వారికి ప్రయోజనం చేకూర్చడానికి ప్రపంచ స్థాయి మైనింగ్ టెక్నాలజీలతో పరిచయం పెంచుకోవాలని ఆయన సూచించారు. DGMS రెన్యూవబుల్ ఎనర్జీ యొక్క మాక్ డెమోన్‌స్ట్రేషన్‌ను నిర్వహించింది, ఇది కేంద్ర మంత్రి దృష్టిని ఆకర్షించింది, అత్యవసర పరిస్థితుల్లో మైనర్ల భద్రతను నిర్ధారించడంలో సంసిద్ధత మరియు నిబద్ధతను ప్రదర్శించింది.

ఆరు నెలల లోపు సోలార్ ఎనర్జీ ప్రాజెక్టు పూర్తి : కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

నంద్యాల ఏప్రిల్ 18: : దేశవ్యాప్తంగా సౌర వెలుగుల ప్రాజెక్టుల ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో వెలుగులు వీరాజిల్లుతున్నాయని ఇందులో భాగంగా జిల్లాలోని ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను రానున్న ఆరు నెలల లోపు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని కేంద్ర ఆహార పౌరసరపరాలు శుద్ధ ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.

శుక్రవారం నంద్యాల జిల్లాలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ అహోబిలం క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడరు... సోలార్ గ్రీన్ కో ప్రాజెక్టు ఈ ప్రాంతానికే కాకుండా రాష్ట్రానికి దేశానికి ఓ గర్వకారణమైన ప్రాజెక్టు అని ఇది ప్రాంత ప్రజలకు ఒక వరం లాంటిదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రాజెక్టును త్వరలోనే నిర్మాణం పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేయటం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి.. కర్నాటక సీఎంను కోరిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:విద్యా వ్యవస్థలో కుల వివక్షను నిర్మూలించేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించాలని కర్నాటక సీఎం సిద్ధరామయ్యను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ(ఖీజీప్ఫబీశ్రీ ఉజీనిటప్ఫతి) కోరారు. ఈ నేపథ్యంలో ఆయన ఓ లేఖ రాశారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రూపొందించాలని కోరారు. తన జీవిత కాలంలో బీఆర్ అంబేద్కర్ కూడా కుల వివక్ష ఎదుర్కొన్నారని తన లేఖలో రాహుల్ హైలెట్ చేశారు. అంబేద్కర్ ఎదుర్కొన్న వివక్షను రాహుల్ తన లేఖలో ప్రస్తావించారు. తమ వద్ద ఆహారం ఉన్నా.. అంటరానివాళ్ల కావడంతో నీళ్లు ఎవరూ ఇవ్వలేదని, దీంతో తిండి తినలేకపోయినట్లు అంబేద్కర్ స్టోరీని రాహుల్ గుర్తు చేశారు.

తన అభ్యర్థనను కర్నాటక సీఎం సిద్ధరామయ్య అంగీకరిస్తారని, అంబేద్కర్ ఎదుర్కొన్న సిగ్గు చేటు అని, దేశంలో మరో విద్యార్థి అలాంటి బాధకు గురికావొద్దు అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యా వ్యవస్థలో ఇప్పటికీ వివక్ష ఎదుర్కొనడం సిగ్గుచేటు అని రాహుల్ తెలిపారు.

రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన సోలాంకి లాంటి వారు హత్యకు గురయ్యారని, దీన్ని ఆమోదించలేమని, దీనికి ముగింపు పలకాలని, అంబేద్కర్ లాంటి పరిస్థితిని ఎవరూ ఎదుర్కోకుండా ఉండేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించాలని కర్నాటక ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రాహుల్ తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీన ఆ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న రోహిత్ వేముల 2016లో కుల వివక్ష తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

పెద్దమ్మతల్లి కల్యాణానికి పట్టు వస్త్రాల సమర్పణ

-ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకుడు ఇలియాస్

కామారెడ్డి, ఏప్రిల్ 18:దోమ కొండ లోని పెద్దమ్మ కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలోని అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణంలో పాల్గొని అమ్మవారికి అక్షింతలు వేసి ఆశీర్వాదాన్ని కోరుకున్నారు.

ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాది చంద్రకాంత్ రెడ్డిని ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరపు ఎల్లయ్య తోపాటు ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శులు అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్, నల్లపు అంజలి శ్రీనివాస్, పల్లె రామస్వామి గౌడ్, కొండ శ్రీనివాస్, కాంగ్రెస్ దోమకొండ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులబోయిన రమేష్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు పున్న లక్ష్మణ్, పురుషోత్తం, రాజేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షా అవక తవకల ఫలితాలపై సిబిఐ విచారణ జరపాలి

-జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గ్రూప్ 1 ఫలితాలలో అనేక అవక తవకలు జరిగాయి. మూల్యాంకనంలో తప్పులు చేశారు. పరీక్షా కేంద్రంలో కేటాయింపులో అవకతవకలు జరిగాయి. దీనిపై సిబిఐ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నేడు గ్రూప్ 1 అభ్యర్థులు ఇందిరా పార్క్ వద్ద ధర్నా జరిపారు.

తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, జనార్ధన్ అధ్వర్యంలో జరిగిన ధర్నాకు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మద్దతు తెలిపారు, ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ మెరిట్ అభ్యర్థులకు పాస్ కాలేదని ఆందోళన చెందుతున్నారని అన్నారు. అవకతవకలకు బాధ్యులైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని. గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీ, రాఓఖీ షీట్ల లోపాలు, బయోమెట్రిక్ హాజరు లేకపోవడం వంటి అంశాలపై బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి కానీ పారదర్శకంగా విధివిధానాలను పునఃసమీక్షించి, పూర్తి బయోమెట్రిక్, సీసీ కెమెరా పర్యవేక్షణతో పారదర్శక పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. బాధిత అభ్యర్థులకు నష్టపరిహారం ఇవ్వాలి. ఏకంగా రెండు పరీక్షలు రద్దు కావడం వల్ల వేల మంది అభ్యర్థులు మానసికంగా, ఆర్థికంగా నష్టపోయారు. వారికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు న్యాయ విదారణకు హైకోర్టు లేదా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో విచారణ కమిషన్ వేయాలి. పూర్తి పారదర్శకతకై, ఒక స్వతంత్ర విచారణ కమిటీ ద్వారా పరిశీలన జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.వాళ్ళకి న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నీల వెంకటేష్, గుజ్జ సత్యం, జనార్ధన్, పగిళ్ళ సతీశ్, పల్లగొర్ల మోదీరాందేవ్, పృథ్వీ గౌడ్, సుధాకర్, నరేందర్, రవి యాదవ్. లింగం ముదిరాజ తదితరులు పాల్గొన్నారు

ఇండియన్ ఆయిల్ కు స్కోచ్ గోల్డ్ అవార్డు

- ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు..

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఇండియన్ ఆయిల్ ప్రముఖ ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్ - బిజినెస్ ప్రాసెస్ ట్రాన్స్ఫార్మేషన్ విభాగంలో స్కోచ్ గోల్డ్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారాన్ని వందో స్కోచ్ సమ్మిట్ సందర్భంగా స్కోచ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీర్ కోచర్ ఇండియన్ ఆయిల్ బృందానికి అందజేశారు. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ పరిష్కారాలు అందించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇచ్చారు. ఫ్లీట్ ఆపరేటర్ల కోసం రూపొందించిన ఈ ప్రోగ్రామ్ ఇంధన నిర్వహణను సురక్షితంగా, సులభంగా, పారదర్శకంగా చేసే సాంకేతిక వేదికగా విస్తరించింది. ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా లక్షలాది ఫ్లీట్ ఆపరేటర్లకు విశ్వసనీయ పరిష్కారంగా కొనసాగుతోంది. రియల్ టైమ్ నియంత్రణ, అదనపు లాభాలు, వినియోగంలో పారదర్శకత తదితర లక్షణాలు ఈ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలలో ఒకటిగా స్కోచ్ అవార్డులు నిలిచాయి. ఇవి పాలన, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, సామాజిక రంగాల్లో విశిష్టతను గౌరవిస్తాయి. ఇండియన్ ఆయిల్ ఎంపిక నియమిత దశల మూల్యాంకన ప్రక్రియలోని చివరి ప్రవేశ ప్రదర్శన మార్చి 11, 2025న జరిగింది. ఈ సంవత్సరం ఈ అవార్డుల కోసం ప్రముఖ బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, సాంకేతిక కంపెనీలు, ప్రైవేట్ రంగ సంస్థలు పాల్గొన్నాయి.

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, ఏప్రిల్ 18: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. నార్సింగి మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఇబ్బందులు లేకుండ కొనుగోలు చేయాలని, కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలన్నారు. ఎక్కువ తరుగులు లేకుండా, డబ్బులు తొందరగా వచ్చే విధంగా ప్రభుత్వం,అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏవో హరిప్రసాద్, మాధవి, ఏపీఎం లక్ష్మీ నర్సమ్మ, ఐకెపీ సిబ్బంది తదితరులున్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, ఏప్రిల్ 18:జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. రెండు వర్గాల మధ్య గాని, కుల, మతాల విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేసినా, పోస్టులు పెట్టినా చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు.

శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో ప్రజలకు పోలీసు యంత్రాంగం సేవలు అందుబాటులో ఉంటాయని, అసాంఘిక శక్తులకు తావు లేకుండా పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారైనా చట్టాలకు అతీతులు కారని గుర్తుచేశారు. సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టినా, ఫార్వర్డ్ మెసేజ్‌లు పంపినా ఉపేక్షించేదన్నారు. అటువంటి చర్యలు తీసుకుని హిస్టరీ షీట్లు ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు.

బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మాగనూరు కృష్ణ : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు (ఖీఅ ఃబీబ) బలంగా ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మాగనూరు కృష్ణ మండలం బై రోడ్ సమీపంలో చోటుచేసుకుంది . స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పెగడబండ గ్రామానికి చెందిన అంజప్ప (38) కర్ణాటక రాష్ట్రంలోని దేవసూర్లో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా తెలంగాణ సరిహద్దు చెక్ పోస్ట్ తైరోడు పెట్రోల్ బంక్ సమీపంలో ఆర్టీసీ బస్ ఢీ కొట్టింది.

ద్విచక్ర వాహనంపై వెళుతున్నఅంజప్పకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్సులో కర్ణాటక(ఐజీతీనిజీబిజీనిజీ) రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలోని రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని వైద్యులు తెలిపారు . అంజప్ప భార్య శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

చుట్టూ ఉన్న నిర్మాణాల వల్లే.. చార్మినార్‌కు దక్కని ప్రపంచ వారసత్వ హోదా: వేదకుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 18:పురాతన సంస్కృతి, సౌరభాలు రేపటి భావితరాలకు అందించే కానుకలని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ అన్నారు. ప్రపంచ హెరిటేజ్ దేను పురస్కరించుకుని చార్మినార్ వద్ద నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన కట్టడాలు చారిత్రక ఆనవాలని తెలిపారు. వాటిని భవితరాలకు అందించాల్సిన భాధ్యత మనపై ఉందని చెప్పారు. నగరంలో అనేక చారిత్రక కట్టడాల పరిరక్షణ కోసం సామూహికంగా ఉద్యమించాలన్నారు. నేడు అనేక ప్రాంతాల్లో వారసత్వ కట్టడాలు ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోయాయని విచారం వ్యక్తంచేశారు. చార్మినార్ ప్రాంతంలోనూ పురాతన కట్టడాలకు ముప్పు వాటిల్లేలా నిర్మాణాలు సాగుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. చారిత్రక కట్టడాల చుట్టూ 100 మీటర్ల వరకు నిర్మాణాలు చేపట్టవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ, యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. చార్మినార్ సమీపంలోని లాడ్ బజార్, చార్ కమాన్, సర్దార్ మహల్ కట్టడాల చుట్టూ అక్రమ నిర్మాణాల పల్ల అది సాకారమవడం లేదని వెల్లడిం చారు. చార్మినార్ వద్ద మొదలైనా హెరిటేజ్ వాక్ చౌమహల్ పాలేస్ వరకు

యూలెర్ తెలంగాణాలో నెట్‌వర్క్‌ను విస్తరణ

హైదరాబాద్, ఏప్రిల్ 18:దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల తయారీదారు అయిన ఇబీశ్రీవతీ మోటార్స్, తెలంగాణలో తమ తొలి డీలర్‌షిప్‌ను ప్రారంభించడం ద్వారా తమ ఉనికిని మరింతగా బలపర్చింది. ప్రగతి కమర్షియల్స్‌తో భాగస్వామ్యంలో ఉప్పల్‌లో ఈ కొత్త డీలర్ షిప్పు లాంఛనం ప్రారంభంపై సంస్థ సేల్స్ , మొబిలిటీ వైస్ ప్రెసిడెంట్ వాణి రిఖీ మెహ్రా మాట్లాడుతూ ఇది దక్షిణ భారతదేశంలోని వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో యూలెర్ మోటార్స్ నిరంతర పెట్టుబడులకు సంకేతంగా ఉంది అని అన్నారు .హైదరాబాద్, తన విస్తరిస్తున్న లాజిస్టిక్స్ కారిడార్లు, పరిశ్రమల సముదాయాలు, స్థిరమైన లాస్ట్ మైల్ డెలివరీకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా యూలెర్ మోటార్స్ ఒక కీలక వ్యూహాత్మక మార్కెట్‌గా ఉంది. ఈ కొత్త డీలర్‌షిప్ కుకట్‌పల్లి, బాలానగర్, సమీప రవాణా కేంద్రాలు వంటి అధిక డిమాండ్ జోన్లకు సేవలందించేందుకు అనుకూలంగా ఉందన్నారు. ఈ డీలర్‌షిప్, యూలెర్ మోటార్స్ ప్రధాన వాణిజ్య ఈవీలైన హైలోడ్ ఇవి స్టార్మ్ ఈ వి అమ్మకాలను చేస్తుందన్నారు . ఇవి ఎ ఐ ఆదారిత థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు ఎ డి ఎ ఎన్ ఆధారిత భద్రతా సాంకేతికతను కలిగి ఉంటాయి, మా లక్ష్యం ప్రతి ఒక్కరికి స్థానిక వ్యాపారాలు నుండి పెద్ద పరిమాణపు ఫ్లీట్ ఆపరేటర్ల వరకు ప్రయోజనాన్ని అందించే ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలను అందించడమే." లక్ష్యం అని వాణి రిఖీ మెహ్రా అన్నారు. భారత్‌లో 36 డీలర్‌షిప్‌లతో యూలెర్ మోటార్స్ వేగవంతమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. 2026 నాటికి వాణిజ్య ఈవీ విభాగంలో ముఖ్యమైన మార్కెట్ వాటాను పొందడాన్ని లక్ష్యంగా పెట్టుకుండి అని ఆమె అన్నారు.

దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.. మల్‌రెడ్డికి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 18:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ధ్యాస తప్పా.. ప్రజలను, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకునే సోయిలేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి పదవి రాకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని గాలి మాటలు చెప్పటంకాదు.. దమ్ముంటే రాజీనామా చేయాలని మల్‌రెడ్డి రంగారెడ్డికి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు.

శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సీకే కన్వెన్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల మహానభకు సంబంధించి నిర్వహించిన నియోజకవర్గ సమన్వయకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ? మంత్రి పదవి కోసం ఢిల్లీ పెద్దల చుట్టూ తిరుగుతూ ఏడాదిన్నర కాలంగా కాలం వెల్లదీస్తూ ప్రజా సమస్యలు గాలికొదిలేసిన మల్‌రెడ్డి రంగారెడ్డికి నియోజకవర్గం అభివృద్ధి పై సోయిలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్పా.. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఒక్కరూపాయి కూడా విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో భూమిపూజలు చేసి పనులు ప్రారంభించిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖానా భవన నిర్మాణంతో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సుందరీకరణ కోసం చేపట్టిన పనులు కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. అలాగే, గత ప్రభుత్వ హాయాంలో పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కూరగాయల మార్కెట్ మడిగెలు, మార్కెట్‌యార్డులోని మడిగెలు ప్రారంభించే ఓపిక కూడా ఈ ఎమ్మెల్యేకు లేదని తెలిపారు. తమకు మంత్రి పదవి రాకపోతే రాజీనామా చేస్తానని గాలిమాటలు మాట్లాడే మల్‌రెడ్డి రంగారెడ్డి.. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి కోరాలని సూచించారు.

ప్రభుత్వం నుంచి అభివృద్ధి కోసం ఒక్క రూపాయి తీసుకురాలేని మల్‌రెడ్డి రంగారెడ్డి లాంటి చేతకాని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవటం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల దురదృష్టమని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల ముందు కోట్లాది రూపాయల ప్రొసిడింగ్‌లు బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిపనుల కోసం విడుదల చేస్తే అవి పూర్తిగా వెనక్కి మళ్లీపోయే విధంగా ఈ చేతకాని ఎమ్మెల్యే వల్లే జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైనా ప్రజా సమస్యల పరిష్కారం ఈ ఏడాదిన్నర కాలంగా ప్రజల్లో తిరిగావా మల్‌రెడ్డి రంగారెడ్డి అని మంచిరెడ్డి ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిని మరిచి ఢిల్లీ పెద్దల చుట్టూ, గాంధీభవన్ చుట్టూ.. ముఖ్యమంత్రి వెనకాల తిరుగుతూ.. కాలం వెల్లదీస్తున్నాడు తప్పా.. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలనే కనీస బాధ్యత లేకుండా ప్రవర్తించటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

చేతకాని దద్దమ్మను గెలిపించుకున్న నియోజకవర్గ ప్రజలు దురదృష్టవంతులు : క్యామ మల్లేష్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గత పదిహేను సంవత్సరాలుగా అభివృద్ధిలో ఉరకలు వేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్ తెలిపారు. ఎప్పుడైతే ఏడాదిన్నర కాలంగా ఈ ప్రాంతంలో ఓ చేతకాని దద్దమ్మ చేతిలోకి వెళ్లిందో అప్పటినుంచి ఉన్న అభివృద్ధితో పాటు ఈ ప్రాంతం పూర్తిగా శూన్యంగా మారిపోయిందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని ఓ చేతకాని దద్దమ్మను గెలిపించిన ఇబ్రహీంపట్నం ప్రాంత వాసుల దురదృష్టం అని ఆయన అన్నారు. ఏడాదిన్నర కాలంగా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏ ఒక్క అభివృద్ధికి కూడా రూపాయి కేటాయించకుండా.. తట్టెడు మట్టి పోయకుండా పనికిమాలిన మాటలు మాట్లాడుతూ.. చుట్టుపుచూపుగా ఈ ప్రాంతంలో పర్యటించి వెళ్లడం సిగ్గుచేటని, దమ్ముంటే ఈ ప్రాంత అభివృద్ధి కోసం మల్‌రెడ్డి రంగారెడ్డి తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఇబ్రహీంపట్నం నుంచి మరోసారి పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి, జక్క రాంరెడ్డి, ఏర్పుల చంద్రయ్య, కృపేష్, బలరాం, ఆకుల యాదగిరి, బియ్యాని జ్ఞానేశ్వర్, అల్వాల వెంకట్‌రెడ్డి, కొప్పు జంగయ్య, పాశం దామోదర్, కల్యాణ్‌నాయక్, బుగ్గ రాములు, రమేష్‌గౌడ్, కిషన్‌గౌడ్, రమేష్, రంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యాదయ్య, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, భరత్‌కుమార్, భరత్‌రెడ్డి, జెర్నోని రాజు, జగదీష్, శివసాయితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు : బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 18: వక్ఫ్ భూములు, నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లో నిర్వహించబోతున్న బహిరంగ సభకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహకారం అందిస్తోందని వ్యాఖ్యానించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, కార్యదర్శులు ఎస్.ప్రకాశ్ రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు విఠల్, రాణి రుద్రమాదేవి, ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తదితరులతో కలిసి బండి సంజయ్ నీ మీడియాతో మాట్లాడుతూ, సభలు, సమావేశాలు, ఆందోళనల పేరుతో అల్లర్లకు కుట్ర చేస్తున్నాయని చెప్పారు. ఇదే జరిగితే హైదరాబాద్ లో బెంగాల్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీకి ఏం సంబంధమని బండి సంజయ్ ప్రశ్నించారు. 'నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తులను కాజేసేందుకు యంగ్ ఇండియా ట్రస్ట్ పేరుతో డూప్లికేట్ గాంధీ కుటుంబం కుట్ర చేసింది. దానవీరశూర కర్ణ సినిమాను మించి పాత్రలను పోషించింది డూప్లికేట్ గాంధీ కుటుంబమే. నేషనల్ హెరాల్డ్ పత్రికకు వాళ్లే డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీకి వాళ్లే అధినేతలు, యంగ్ ఇండియా ట్రస్టుకు వాళ్లే డైరెక్టర్లు. పత్రిక ఆస్తులను వ్యక్తిగత ఆస్తులుగా మార్చుకునేందుకు చేసిన కుట్ర కోణంపై 2012లో కేసు వేశారు. దీనిపై 2013లో కోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ విచారణకు ఆదేశించింది. అరెస్ట్ కాకుండా బెయిల్ పై ఉన్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు? ఆ కేసుతో మోదీ ప్రభుత్వానికి ఏం సంబంధం" అని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో 5 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు వాటాదారులుగా ఉన్నారని, ఆ ఆస్తుల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు సైతం వాటా ఉందని వ్యాఖ్యానించారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలంతా ధర్నా చేయాల్సింది ఈడీ ఆఫీస్ ముందు కాదని, ఆ ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేసిన సోనియా గాంధీ నివాసం ఎదుట అని సూచించారు.

నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తోంది. నిన్న హైదరాబాద్ లో కాంగ్రెస్ నేతలు చేసింది బూతు ధర్నా. ప్రధానిని, కేంద్ర మంత్రిపట్ల గౌరవం లేకుండా బూతులు మాట్లాడిన కాంగ్రెస్ నేతలను ఏమనుకోవాలో పార్టీ రాష్ట్ర ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానం చెప్పాలే. వాళ్ల మాట్లాడిన బూతులను మీరు సమర్థిస్తున్నారా..నేషనల్ హెరాల్డ్ కేసును చూస్తే దానవీరశుర్ణ లెక్క సినిమా కన్పించింది. నేషనల్ హెరాల్డ్ కేసు కూడా అట్లనే ఉంది. కాంగ్రెస్ పార్టీ వాళ్లదే. నేషనల్ హెరాల్డ్ పేపర్ వాళ్లదే, యంగ్ ఇండియా ట్రస్ట్ వాళ్లదే. నష్టాల పేరుతో 90 కోట్లు ఇచ్చింది వాళ్లే. యంగ్ ఇండియా ట్రస్ట్ పెట్టి ఆ ఆస్తులను కొట్టేయాలనుకుంది వాళ్లే. దీని